ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 20, మార్చి 2024 16 పేజీలు



## రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 33

సహర్
ఉ॥ 05 : 07

## ఏ చిన్న తప్పిదానికీ తావివ్వకుండా చూడాలి

సమీక్ష సమావేశంలో కలెక్టర్ వి.పి.గౌతమ్



16వ పేజీలో...





2వ పేజీలో...

# మాకు... న్యాయం చేయండి

## రోడ్డెక్కిన వైద్యకళాశాల విద్యార్థులు

ప్రిన్సిపాల్ అరాచకాలు తట్టుకోలేక రెండు రోజులుగా నిరసన

ప్లకార్డులతో కళాశాల ఎదుట బైఠాయింపు

విచారణ చేపట్టిన అధికారులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్- ప్రభాతవార్త: "వారేమి నర్సరీ... ఎల్‌కేజీ... యూకేజీ చదివే విద్యార్థులు కారు... ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్నవారు... మరో నాలుగైదేళ్లలో వైద్య వృత్తిలో స్థిరపడేవారు... అందరికీ వైద్య సేవలు అందించాల్సిన వారు... ఎవరికి ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించాల్సిన వారు... ఎంతో శ్రద్ధగా చదివి వైద్య వృత్తిలో స్థిరప డాల్సిన వారు ఒక్కసారిగా రోడ్డెక్కారు. ప్లకార్డులు చేతబూని ఆగ్రహించారు. ఇన్నిరోజులు ప్రిన్సిపాల్ చేస్తున్న అరాచకాలను తట్టుకోలేక కళాశాల ఎదుట బైఠాయించారు. తమ సమస్యలు ఎందుకు పరిష్కరించడం లేదని అధికారులను ప్రశ్నించారు. ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని, ప్రిన్సిపాల్ తీరు మారడం లేదని, వేదింపులు మరీ ఎక్కువయ్యాయని, క్రమశిక్షణ పేరుతో తమను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమ సమస్యలను ప్లకార్డుల రూపంలో ఏకరువు పెట్టారు.



### మెడికల్ కాలేజీ సమస్యలపై విచారణ కమిటీ ఏర్పాటు

: కలెక్టర్ ప్రియాంక అల



# తెరపైకి.. కొత్త వాదనలు

ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యాక సరికొత్త వాదనలు తెరమీదకు వస్తున్నాయి... టిడిపి,బిజేపి పోత్తు తెలంగాణలో కూడా ఉంటుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఖమ్మం సీటు టిడిపికి కేటాయించడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా బిజేపి లబ్ది పొందాలనుకుంటుంది అంటున్నారు.. ఇక కాంగ్రెస్ టిక్కెట్ కేటాయింపుపై ఉత్కంఠ ఇంకా కొనసాగుతోంది.. కాంగ్రెస్ టిక్కెట్ కోసం అనేకమంది నాయకులు దరఖాస్తు చేసుకున్నారు.. అయినప్పటికి ప్రధాన పోటి పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, మల్లు నందిని మద్యే ఉంటుందంటున్నారు.. టిడిపిని బిజేపి కి అనుకూలంగా మలుచుకునే వ్యూహంలో భాగంగానే బిజేపి అభ్యర్థిగా జలగం పేరు ప్రకటించడంలో జాప్యం జరుగుతుందంటున్నారు.

2 లో..

ఖమ్మం నుంచి టిడిపి పోటిచేస్తుందా...!!

కాంగ్రెస్ టిక్కెట్ ప్రసాద్‌రెడ్డికా, నందినికా..!!

టిడిపి,బిజేపి పొత్తు ఆంధ్రాకే పరిమితం కాదా..!!

# బీఆర్‌ఎస్‌కు బీటలు...!

ప్రభాతవార్త భద్రాచలం: భద్రాచలం బీఆర్‌ఎస్‌లో ముసలం ఆరంభమైంది. బీఆర్‌ఎస్ పార్టీని వీడేందుకు పలువురు సన్నద్ధం అవుతున్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి ఆ పార్టీలో చురుకైన పాత్ర పోషించిన తిప్పన సిద్ధులు పార్టీకి బై బై చెప్పారు. తెలంగాణ జన సమితి(టీజేఎస్)లో ప్రొఫెసర్ కోదండ రామ్ సమక్షంలో చేరారు. దీంతో బీఆర్‌ఎస్‌కు బీటలు ఆరంభమైనట్లు పలువురు భావిస్తు న్నారు. మరికొద్ది రోజుల్లో పెద్ద సంఖ్యలో బీఆర్‌ఎస్ నేతలు కాంగ్రెస్ తీర్ధం పుచ్చు కోనున్నట్లు

పార్టీని వీడిన ఉద్యమనేత సిద్ధులు

కోదండ రామ్ సమక్షంలో టీజేఎస్‌లో చేరిక

కొద్దిరోజుల్లో మరికొంత మంది జంప్

నియోజకవర్గంలో బలహీన పడుతున్న బీఆర్ఎస్

2 లో..

# మా బాస్ 'సరైనోడు'

ఏ కష్టమొచ్చినా ఆయన చూసుకుంటారు

గతం కంటే పాలన మరింత వేగవంతం

ప్రతిరోజు సభలు,సమావేశాల్లో కుటుంబ సభ్యుల్లా కలిసి ఉంటున్నాం

నా చుట్టూ ఇప్పుడిప్పుడే సిటీ వాతావారణం వచ్చేస్తోంది

సమీకృత కార్యాలయాల మనోగతం



ఖమ్మం,మార్చి19, ప్రభాతవార్త:-

8 లో..

# మావోయిస్టులకు.. ఎదురుదెబ్బ

## ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఎదురుకాల్పులు

చర్ల, ప్రభాతవార్త : మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందారు. మృతిచెందిన మావోయిస్టులపై రూ.36లక్షల రివార్డు ఉన్నట్లు ఛత్తీస్‌ఘడ్ పోలీసులు తెలిపారు.

-నలుగురు మావోయిస్టులు మృతి

-మృతులపై రూ.36 లక్షల రివార్డు



2వ పేజీలో...




# మాకు న్యాయం చేయండి

(మొదటి పేజీ తరువాయి..)

తామేమీ చిన్నపిల్లలం కాదని.. సమాజంలో ఎంతో గౌరవ ప్రధమైన వైద్య వృత్తి వృత్తిలో స్థిరపడేందుకు వైద్యవిద్యను ఎంచుకొని పట్టుదలతో చదివే వారమని అన్నారు. తమ సమస్యలు అన్ని ఇన్నీ కావనీ... రోడ్డెక్కితేనైనా సమస్యలు పరిష్కారం అవుతాయని భావించి గళం విప్పామని చెప్పున్నారు. హాస్టల్‌లో వాటర్ ప్యూరిఫైయర్ చెడిపోవడంతో మంచినీళ్ల బయట నుంచి కొనుక్కొని తాగాల్సి వస్తుందని సమాచారం. ఈ నెలలో ఫెస్ట్ ఉండగా తేదీలు ప్రకటించిన తర్వాత ఫెస్ట్‌ను క్యాన్సిల్ చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. విద్యార్థుల ఫెస్ట్ కోసం ఏరానపరటులో చేసుకున్న తరుణంలో ఇలా రద్దు చేయడం పట్ల విద్యార్థులు ఆగ్రహంగా ఉన్నారు. అనేక మంది హాస్టల్ విద్యార్థులకు గొంతు గొంతు నొప్పితో బాధపడుతున్నట్లు చెప్పారు. అయినప్పటికీ అధికారులు ఎవరూ దీన్ని పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినవడుతున్నాయి. హాస్టల్ విద్యార్థినులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. కళాశాలలో నిర్మిస్తున్న హాస్టల్ అనేక సంవత్సరాలుగా పునాదుల దశలోనే ఉండిపోయి ఉంది. విద్యార్థినులకు పాల్వంచలోని నటరాజ్‌సెంటర్‌లో ఉన్న ప్రైవేట్ భవనంలో హాస్టల్ నడుపుతున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఎట్టకేలకు విద్యార్థులు ధైర్యం చేసిం సోమ, మంగళవారాలు రెండు రోజుల పాటు కళాశాల ఎదుట కూర్చున్నారు.

**- విచారణ చేపట్టిన అధికారులు**

వైద్య విద్యార్థులు రెండు రోజులుగా చేస్తున్న నిరసన కార్యక్రమం, ఆందోళనపై అధికారులు విచారణ చేపట్టారు. ఖమ్మం మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌తో సహా మరో ముగ్గురు విచారణ చేరశారు. కళాశాలలోని మెస్‌ని తనిఖీ చేశారు. బాలికల వసతి గృహంలో ప్రస్తుతం తనిఖీ చేపట్టారు. విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. విచారణ సందర్భంగా విద్యార్థులు వాల్లకు చెప్పిన అంశాలు విని విస్తుపోయారు. కళాశాలలో జరిగిన ప్రతీ విషయాన్ని తమ విచారణలో వెలుగులోకి వచ్చిన నిజాలు అన్నీ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ దృష్టికి నివేదిక రూపంలో తీసుకెళ్తామని విచారణ అధికారులు తెలిపారు.

# మెడికల్ కాలేజీ సమస్యలపై విచారణ కమిటీ ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక అల**

మెడికల్ కాలేజీ సమస్యలపై విచారణ కమిటీని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. మెడికల్ కాలేజీలో విద్యార్థులు హాస్టల్‌లో కనీస సౌకర్యాలు లేవని, హాస్టల్ ఫుడ్ నాణ్యత లేదని, తాగునీరు సక్రమంగా అందించడం లేదని, మెస్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని, అధిక బస్సు ఛార్జీలు వసూలు చేస్తున్నారని, ప్రిన్సిపాల్, అసిస్టెంట్ క్రమశిక్షణ నెపంతో రాత్రులు హాస్టల్‌క్యాంపస్‌లోకి ప్రవేశించి వీడియోలో రికార్డులు చేస్తూ బెదిరిస్తున్నారని, విద్యార్థులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని వారు క్రీడలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడానికి కూడా అనుమతించడం లేదని జిల్లాలోని మెడికల్ కాలేజీ ఎదుట , కలెక్టరేట్ ఎదుట వారు ధర్నా చేపట్టారు. దీంతో కలెక్టర్ ఈ విచారణకు జెడ్పీ సీఈవో ప్రసూనరాణి అధ్యక్షతన విచారణ కమిటీ మెంబర్లుగా సీపీవో శ్రీనివాసరావు, ఉద్యాన అధికారి సూర్యనారాయణలు విచారణ చేస్తారన్నారు. ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు విచారణ నివేదికను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# మావోయిస్టులకు ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి..)

ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం మావోయిస్టులకు పెట్టని కోటలా ఉంది. ఈ ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలు ఉధృతంగా ఉన్నాయి. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా ఛత్తీస్‌గఢ్ మధ్యలో ఇంద్రావతి నది ప్రవహిస్తుంది. ఈ ప్రాంతం పూర్తిగా దండకారణ్యం కావడంతో మావోలకు పెట్టని కోటలా ఉంది. ఛత్తీస్‌ఘడ్‌లో అలజడి జరిగినప్పుడు సేఫ్‌గా ఉండేందుకు గడ్చిరోలి అటవీ ప్రాంతానికి వెళ్తారు. నిత్యం మావోలు ఈ ప్రాంతాన్ని షెల్టర్ జోన్‌గా భావించి తరుచూ అటు ఇటు మారాటాన్నిగమనించిన భద్రతా బలగాలు ఈ ప్రాంతంలో విస్తృతంగా కూబింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మావోయిస్టులు ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంతం నుంచి ఇంద్రావతి నది దాటుతున్నారన్న పక్కా సమాచారంతో ఆ ప్రాంతంలో సీ 60 భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టారు. మావోయిస్టులు ఓ రహస్య ప్రాంతంలో సమావేశం అయ్యారన్న సమాచారంతో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టిన బలగాలకు మావోలు తారసపడ్డారు. పోలీసుల రాకను గమనించిన మావోలు వారిపై కాల్పులు జరిపారు. మావోలు కాల్పులు జరపడంతో విధిగా భద్రత బలగాలు సైతం ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఎదురు కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేతలు నలుగురు మృతిచెందారు. మృతుల్లో డీవీసీ సభ్యులు వర్గీస్ మంగూ ప్లాటూన్ సభ్యులు కురసం రాజు వెంకటేష్‌గా పోలీసులు గుర్తించారు. వీరిపై రూ.36లక్షల రివార్డు ఉంది. ఘటనా ప్రాంతంలో ఏకే47 తుపాకీ, కార్బైన్, రెండు పిస్టల్స్ భారీ పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# బీఆర్ఎస్‌కు బీటలు...!

(మొదటి పేజీ తరువాయి..)



తెలుస్తోంది. స్థానిక ఎమ్మెల్యేతో పాటు పలువురు నేతలు ఇప్పటికే కాంగ్రెస్ పెద్దలతో మంతనాలు సాగించారు. కాంగ్రెస్‌లో చేరిక ముహూర్తం మాత్రమే ఖరారు కావాల్సి ఉంది. బీఆర్ఎస్‌లో జరుగుతున్న పరిణామాలు ఆ పార్టీకి తలబొప్పిగా మారాయి.

**-పార్టీని వీడిన ఉద్యమనేత సిద్ధులు**

1969 తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ సీనియర్ తిప్పని సిద్ధులు ఆ పార్టీని వీడారు. టీజేఎస్‌లో చేరారు. సిద్ధులు పార్టీని విడడం పలువురిని ఆశ్చర్య పరిచింది. ఆది నుంచి సిద్ధులు బీఆర్ఎస్‌లో కీలకంగా వ్యవహరిస్తు వచ్చారు. భద్రాచలం పట్టణంలో అసలు బీఆర్ఎస్ పార్టీ లేనప్పుడు ఆ పార్టీ జెండాను మోసిన ఆ నలుగురు వ్యక్తుల్లో ప్రథమ స్థానంలో సిద్ధులు నిలిచారంటే ఆయన స్థానాన్ని అర్థం చేసుకోవచ్చు. తొలి తెలంగాణ ఉద్యమంలో కూడా సిద్ధులు చురుకైన పాత్ర పోషించారు. ఎంతో కీలకంగా బీఆర్ఎస్‌లో గత రెండు ప్రభుత్వాల కాలంలో కూడా సిద్ధులు పార్టీ అభివృద్ధికి కృషి చేసినప్పటికీ ఆయనను కేసీఆర్ ఏ మాత్రం పట్టించుకోలేదన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. సిద్ధులు స్థాయి నేతను పార్టీ విస్మరించిందని, అందుకే పార్టీకి ఇటువంటి గతి పట్టిందని పలువురు బహిరంగానే వ్యాఖ్యానించారు. సిద్ధులు ఎంతో ఓపికగా ఏదో ఒక రోజు తనకు గుర్తింపు రాకపోదా పార్టీనే అంటి పెట్టుకొని ఉన్నప్పటికీ తగిన గుర్తింపు లభించలేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో సిద్ధులు పార్టీని వీడక తప్పలేదు. ప్రొఫెసర్ కోదండ రామ్ నేతృత్వంలోని టీజేఎస్‌లో సిద్ధులు చేరినట్లు తెలుస్తోంది. కోదండ రామ్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్న నేపథ్యంలో సిద్ధులుకు త్వరలో చక్కని నామినేటెడ్ పోస్ట్ వస్తుందని సమాచారం. ఈ మేరకు కోదండ రామ్ ఆయనకు హామీ ఇచ్చినట్లు కూడా ప్రచారంలో ఉంది.

**-కొద్దిరోజుల్లో మరికొంత మంది జంప్**

బీఆర్ఎస్ నుంచి త్వరలోనే పెద్ద ఎత్తున ఇతర పార్టీలోకి వలసలు ఉంటాయని తెలుస్తోంది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్‌రావు త్వరలోనే పార్టీ వీడుతారన్న ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ముహూర్తం మాత్రమే ఖరారు కావాల్సి ఉందని తెలుస్తోంది. తెల్లంతో పాటు భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాల నుంచి బీఆర్ఎస్‌కు చెందిన పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సమాచారం. ఈ మేరకు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అంతా రెడీ అయినట్లు సమాచారం. ఇదే జరిగితే భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఒకరిద్దరు పార్టీ సీనియర్ నేతలు తప్ప మిగిలిన వారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం. వలసల నివారణకు బీఆర్ఎస్ అగ్ర నేతలు తమ స్థాయిలో పావులు కదుపుతున్న అవి ఏమాత్రం ఉపయోగ పడటం లేదని తెలుస్తోంది. ఈ క్రమంలో ఆ పార్టీ నేతలు ఇక చేసేది లేక పోయే వాళ్ళని పోనివ్వండి, ఉన్న వాళ్ళతో పార్టీ పునర్నిర్మాణం చేద్దామంటూ కింది స్థాయి నేతలకు ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నట్లు తెలుస్తోంది. జరుగుతున్న పరిణామాలతో బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి లోనవుతుంది. త్వరలో ఎంపీ ఎన్నికలు ముంచుకొస్తుండడంతో ఇక్కడి పరిస్థితులు ఆ పార్టీ అగ్ర నేతలను ఉలిక్కి పాటుకు లోను గురిచేస్తోంది. దిద్దు బాటు చర్యలకు పూనుకుందామన్న ఆ పార్టీకి తగిన గడువు లేని పరిస్థితి దాపురించింది.




# ఎన్నికల షెడ్యూల్ తర్వాత తెరపైకి కొత్త వాదనలు

(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మం పార్లమెంట్ సీటుపై రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో మళ్లీ హాట్ టాపిక్ కొనసాగుతోంది. కాంగ్రెస్‌కి బలమున్న ఖమ్మం స్థానం నుంచి టిక్కెట్ ఆశిస్తున్న కాంగ్రెస్ నేతలు తమతమ లాబీయింగ్ ద్వారా విస్తృతంగా ప్రయత్నం చేస్తున్నారు. టికెట్ ఆశిస్తున్న వారిలో ముగ్గురు మంత్రుల బంధువులు ఉన్నారు. వారిలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాదరెడ్డి ప్రధానంగా పోటీపడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ పోటీలో ప్రసాదరెడ్డి వైపే అధిష్ఠానం కొంత మొగ్గుచూపుతున్నట్లుగా బలంగా వినిపిస్తోంది. ఇది ఇలా ఉంటే బిజేపి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు రంగంలో దిగుతారనే తెలుస్తోంది. బిజేపి తనకే ఖమ్మం టికెట్ కేటాయిస్తుందని వెంకట్రావు కొన్ని సందర్భాల్లో ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఆయన అభ్యర్థిత్వం ఖరారు చేసే విషయంలో బిజేపి తీవ్ర జాప్యం చేస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన ఆ పార్టీ ఖమ్మం, వరంగల్ స్థానాలకు అభ్యర్థుల విషయంలో జాప్యం చేస్తోంది. ఇక బిఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ నామ నాగేశ్వరరావు పేరును ఆ పార్టీ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

**- ఖమ్మం సీటును బిజేపి టిడిపికి కేటాయిస్తుందా...!!**

ఖమ్మం పార్లమెంటు స్థానంలో గెలువు కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్ హోరాహోరిగా తలపడేందుకు సిద్ధమవుతున్న సందర్భంలో అనూహ్యంగా ఒక కొత్త చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. అదేమంటే బిజేపి, టిడిపితో కుదిరిన అవగాహన మేరకు ఖమ్మం టికెట్‌ను టిడిపికి కేటాయిస్తుందని చర్చ ఇటీవల వినిపిస్తోంది. బిజేపికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చెప్పుకోదగిన స్థాయిలో బలం లేదని చెప్పవచ్చు. బిజేపితో పోల్చుకుంటే ఇప్పటికి టిడిపి ఓట్లు కొంత శాతం ఎక్కువగానే ఉంటుందనే అంచానా ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం మద్దతుతో కాంగ్రెస్ రాష్ట్ర వ్యాప్తంగా అనేక స్థానాల్లో విజయం సాధించిందని బిజేపి అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం. అందులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టిడిపి ఓట్లతో కాంగ్రెస్‌కి రేపు జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లోనూ మేలు జరుగుతుందని ఆ పార్టీ పెద్దలు అంచానా వేస్తున్నట్లు సమాచారం. అందుకే ఖమ్మం జిల్లాలో టిడిపి ఓట్లు కాంగ్రెస్‌కు పడకుండా అడ్డుకోవడంతో పాటు ఖమ్మం సీటు టిడిపికి కేటాయిస్తే రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి ఓట్లు కాంగ్రెస్ వైపు మళ్లకుండా అడ్డుకోవడం ద్వారా మరికొన్ని పార్లమెంట్ స్థానాల్లో బిజేపి లబ్దిపొందవచ్చునని భావించి వ్యూహాత్మకంగా ఖమ్మం ఎంపీ టికెట్ టిడిపికి కేటాయించాలని ఆ పార్టీ నిర్ణయించినట్లు పలు మీడియా కథనాలు వెలువడ్డాయి. అయితే తెలంగాణలో టిడిపి పోటి చేయాల వద్దా అనే అంశంపై ఇప్పటి వరకు ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. ఒక వేళ ఆంధ్రాలో ఎన్డీయేతో పొత్తు కుదిరినందున కొనసాగింపులో భాగంగా బిజేపి ఒత్తిడి మేరకు చంద్రబాబుకు ఇష్టం లేకపోయిన ఖమ్మం లాంటి స్థానాల్లో బిజేపి వ్యూహంలో భాగంగా సీటు కేటాయించే అవకాశం లేకపోలేదని రాజకీయ పరిశీలకులు కూడా అభిప్రాయపడుతున్నారు. బిజేపి ఎత్తుగడ ఏమిటో తెలుసుకునే దాంట్లో భాగంగానే కాంగ్రెస్ అభ్యర్థి పేరు ప్రకటించడంలో జాప్యం జరుగుతుందనే అభిప్రాయాలు కూడా కొందరు పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద ఖమ్మం పార్లమెంటు ఎన్నికల వ్యవహారం మళ్లీ రాష్ట్రంలో హాట్‌టాఫిక్‌గానే నిలిచిందనే చెప్పవచ్చు.

# దేవుడకే కరువైన రక్షణ..ప్రజల పరిస్థితి ఏంటీ...

### మధిరలో హడలెత్తిస్తున్న దొంగలు
### వారంరోజుల వ్యవధిలోనే మూడు దొంగతనాలు
### నామమాత్రంగా పోలీసుల గస్తీ





మధిరరూరల్, మార్చి 19, ప్రభాతవార్త: మధిర పట్టణంలో రోజురోజుకు దొంగలు రెచ్చిపోతున్నారు. ప్రజల ఇళ్లతోపాటు షాపులే కాకుండా దేవుడి ఆలయాలను సైతం టార్గెట్‌గా చేసుకొని చోరీలకు పాల్పడుతున్నారు. దేవుడికే రక్షణ లేకుంటే తమ పరిస్థితి ఏంటని పట్టణ ప్రజలు వాపోతున్నారు. మధిర టౌన్ పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో ఉన్న శ్రీసిద్ధి వినాయకస్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని దుండగులు హుండీ తాళాలను పగులగొట్టి రూ.50వేలను ఎత్తుకెళ్లిన సంఘటన చోటుచేసుకుంది. తెల్లవారుజామున యధావిధిగా ఆలయ పూజారి వచ్చి చూడగా హుండీ పగులగొట్టినట్లు గుర్తించాడు. ఈ విషయాన్ని మధిర టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ సంధ్య సంఘటనాస్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి క్లూస్‌టీం ద్వారా వేలిముద్రలను సేకరించి దర్యాప్తు చేస్తున్నారు. వారంరోజుల వ్యవధిలోనే మూడు దొంగతనాలు జరగడంతో పట్టణ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

***నామమాత్రంగా పోలీసుల గస్తీ...***

ఇదిలా ఉంటే పోలీసుశాఖ వారు రాత్రుల సమయాల్లో నామమాత్రంగా పెట్రోలింగ్ చేస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తోన్నాయి. వారంరోజులక్రితం పట్టణంలో వేర్వేరు చోట్ల గుర్తుతెలియని దుండగులు చోరీలకు పాల్పడినా నేటికీ వారిని పట్టుకోవడంలో పోలీసుశాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతోనే మధిర నడిబొడ్డున ఉన్న శ్రీసిద్ధి వినాయకస్వామి ఆలయంలో చోరీకి పాల్పడ్డారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి రాత్రి సమయాల్లో ముమ్మర గస్తీని ఏర్పాటుచేసి దొంగతనాలు జరుగకుండా చూడాలని పట్టణ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

చింతకాని, మార్చి 19, ప్రభాతవార్త



మండల పరిధిలోని వందనం గ్రామానికి చెందిన అమరవాది వీరారెడ్డి (55) అనే వ్యక్తి కాలు జారి చెరువులో పడి మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వందనం గ్రామానికి చెందిన వీరారెడ్డి ఆదివారం సాయంత్రం గ్రామ శివారులో ఉన్న పొనుగు చెరువు వైపు బహిర్భూమికి వెళ్లగా కాలు జారి చెరువులో పడి చనిపోయాడు. రెండు రోజులైనా ఇంటికి రాకపోవడంతో భార్య వెతుకుతున్న క్రమంలో అటువైపు వెళ్లిన పశువుల కాపరులకు మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్లపై కేసు నమోదు

చింతకాని, మార్చి 19, ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్నమండవ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ షేక్ నాగుల్ మీరా తెలిపారు. చిన్నమండవ మున్నేటి నుంచి చిన్న మండవ గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్లు వందనం వూపు అక్రమంగా ఇసుకను రవాణా చేస్తుండగా పక్కా సమాచారంతో పట్టుకుని స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే ఎంతటి వారిపైన అయినా చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## పెను ప్రమాదం తప్పింది. ....

సత్తుపల్లి, మార్చి 19, ప్రభాతవార్త:



ఖమ్మం నుండి అశ్వారావుపేట వెళ్తున్న డిసిఎం లోడ్ లారీ తమ్మిలేరు వంతెన సమీపంలోకి రాగానే అదుపు తప్పి వంతెన కింద పడిన సంఘనట ఆదివారం రాత్రి జరిగింది. అదృష్టవశాత్తు ఈ డిసిఎం ఎదురుగా వచ్చే వాహనాన్ని ఢీ కొట్టకుండా వంతెన గోడను ఢీ కొట్టి కింద పడటంతో పెను ప్రమాదం తప్పింది. అదే ఎదురుగా వచ్చే వాహనాన్ని ఢీ కొట్టినట్లయితే ప్రధాన రహదారికి ఇరువైపులా పెద్ద ఎత్తున రాకపోకలు స్తంభించిపోయేవని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలకు హేతువుగా నెలకొన్న ఈ ఇరుకు వంతెనకు ప్రత్యామ్నాయంగా వేరే వంతెనను ఏర్పాటు చేసి వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా చూడాలని అన్ని వర్గాలకు చెందిన ప్రజలు మరియు వాహనదారులు స్థానిక ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌ను కోరుతున్నారు. లారీ ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయని, పేయింటింగ్ డబ్బాల లోడుతో వెళ్తున్న లారీని నీటిలో నుండి బయటకు తీయలేదని, కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు సీఐ టి. కిరణ్ తెలిపారు.

## మొబైల్ షోరూమ్‌లో చోరీ



వైరా,మార్చి19,ప్రభాతవార్త: వైరా ఏసిపి కార్యాలయం సమీపంలో దక్షు మొబైల్ షాపులో దొంగలు చోరీకి పాల్పడ్డారు. మొబైల్ షాపులో ఉన్న సెల్‌ఫోన్‌లు మొబైల్ మెటీరియల్ రూ.20వేలు నగదును దొంగలు ఎత్తుకెళ్లారు. వాటి విలువ లక్ష రూపాయలు ఉంటుందని షాపు నిర్వాహకులు తెలిపారు. బ్రాహ్మణపల్లి కాలనీకి చెందిన రామకృష్ణ అనే వ్యకినత మొబైల్ షాపు ఇంటర్నెట్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. గత అర్ధరాత్రి సమయంలో షాపు వెనుక భాగంలోని డోర్‌ను పగులగొట్టి మొబైల్ షాపులో చోరీ చేశారని పోలీసులు తెలిపారు. చోరీ విషయమై స్థానిక పోలీసులకు సమాచారం అందించడంలో సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు వేలిముద్ర నిపుణులకు సమాచారం అందించారు. చోరీ జరిగిన మొబైల్ షాపును వేలిముద్ర నిపుణులు పరిశీలించి షాపు కౌంటర్ డోర్ వద్ద వేలిముద్రలను సేకరించారు. చోరీ సంఘటనపై ఎస్సై కేసు నమోదు చేశారు.

## గర్భిణీ, బాలింతలు పోషక విలువలు కలిగిన అహారం తీసుకోవాలి



నిడమనూరు, మార్చి 19, ప్రభాతవార్త: గర్భిణీ, బాలింతలు పోషక విలువలు కలిగిన అహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. మంగళవారం నిడమనూరు మండల కేంద్రంలో అంగన్‌వాడీ 5 సెంటర్‌లో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలు పోషక విలువలు కలిగిన అహారం తీసుకోవాలని, చిరుధాన్యాలు, అకుకూరలు, పాలు, పండ్లు తగిన మోతాదులు తీసుకోవాలని అమె సూచించారు. కార్యక్రమంలో తల్లులు, అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ రాజేశ్వరి, సుగుణ, వహీదా, పద్మజ, పద్మావతి, ఝాన్సీ తదితరులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

## తాలిపేరు కాలువలో పడి వ్యక్తి మృతి





దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని డి.కొత్తగూడెం గ్రామానికి చెందిన కారం తిరుపతి రావు(45) అనే వ్యక్తి సోమవారం రాత్రి ప్రమాదవశాత్తు తాలిపేరు ఎడమ ప్రధాన కాలువలో పడి మృతి చెందాడు. మృతుడు కారం తిరుపతిరావు తన బంధువుల ఇంటికి సుబ్బారావుపేట గ్రామానికి స్కూటిపై వెళ్తుండగా తాలిపేరు కాలువ గట్టుపై నుండి ప్రమాదవ శాత్తు కాలువలో పడి మృతి చెందాడు. మంగళవారం ఉదయం ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లిన కూలీలు తాలిపేరు కాలువలో స్కూటి పడి ఉండడాన్ని గమనించి వెళ్లి చూడగా స్కూటీతో పాటు తిరుపతిరావు మృత దేహం నీటిలో ఉండటం గమనించారు. సమాచారాన్ని దుమ్ముగూడెం పోలీసులకు అందించగా పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి స్కూటీని, మృత దేహాన్ని బయటకి తీసారు. మృతుడు తిరుపతిరావుకు గతంలో డబా మెట్లు ఎక్కుతు కింద పడిపోగా గాయాలు అయ్యాయి. అప్పటి నుండి మూర్చ వస్తుందని, ఒంటరిగా తిరగవద్దని, వాహనం నడపవద్దని డాక్టర్లు కుటుంబ సభ్యులకు తెలిపారు. కానీ అతడు త్రాగుటాకు బానిసై ఇంట్లో వారు వరించిన ద్విచక్ర వాహనం నడుపుతున్నాడు. ఈ కార్యక్రమంలో సోమవారం ఎవరికి చెప్పకుండా స్కూటీపై వెళుతూ మర్గం మధ్యలో మూర్చ వ్యాధి వచ్చి ప్రమాదవ శాత్తు తాలిపేరు కాలువలో పడిపోయి మృతి చెంది ఉంటాడని, అతడి మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని మృతుని భార్య మీన ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం ఎస్ఐ కేశవ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమ ఇసుక రవాణా

### -9 ట్రాక్టర్లు, జేసీబీ పట్టుకున్న రెవెన్యూ అధికారులు



మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 19 : మణుగూరు మండలం కొండాయిగూడెం ప్రాంతంలో మంగళవారం గోదావరిలో జేసీబీతో ఇసుక అక్రమ తవ్వి తరలిస్తుండగా రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు దాడులు చేసి 9 ట్రాక్టర్లు, జేసీబీని పట్టుకున్నట్లు మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి తెలిపారు. పట్టుబడిన 9 ట్రాక్టర్లకు రూ.45వేలు, ఒక జేసీబీకి రూ.25వేలు జరిమాన విధించినట్లు ఆయన తెలిపారు.

## బాబోయ్ దొంగలు...

కొణిజర్ల,మార్చి19,ప్రభాతవార్త:



మండల పరిధిలో గల అమ్మపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీసంత్ సేవా లాల్ మేరమ్మ యాడి దేవాలయంలోకి మంగళవారం కొందరు చొరబడి పూజా సామాగ్రిని అపహరించబోతుండగా స్థానికులు పట్టుకొని దేహ శుద్ధి చేశారు. ఈ విషయమై పట్టుబడిన వారు ఎవరనేది, వారు ఎక్కడి నుంచి ఎందుకు వచ్చారనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




# పంచాయతీ కార్మికుల సమస్యలపై స్పందించండి

## -ఎమెల్యేకు సీఐటీయూ వినతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేలు స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ సీఐటీయూ తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ శ్రేణులు మాట్లాడుతూ .. గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నుంచి ఆరు నెలలకు పైగా వేతనాలు బకాయి ఉన్నాయని, బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ .. సమస్యల పరిష్కారం కోసం పంచాయతీరాజ్‌శాఖ కమీషనర్‌కు లేఖ రాస్తానని, సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళి



పరిష్కా రం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నా రు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వినతి పత్రం అందజేసిన వారి లో సీఐటీయూ జిల్లా అధ్యక్షు డు కే.బ్రహ్మాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.బీ.నర్సా రెడ్డి, తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు విజయ్‌బాలు, చెన్నకేశవులు రాయల రాములు తదితర నాయకులు పాల్గొన్నారు.

## సీఆర్‌పీఎఫ్ 212 బెటాలియన్ ఆధ్వర్యంలో రక్తదానశిబిరం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




భద్రాచలం పట్టణ శివారు గ్రామమైన ఎటపాకలో గల సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) 212 బెటాలియన్‌లో సీఆర్‌పీఎఫ్ రైజింగ్ డేను పురస్కరించుకుని భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిభిరాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ శ్రీవాత్సవ్, సెకండ్ ఇన్ కమాండెంట్ దినేష్‌కుమార్, ఇన్స్‌పెక్టర్ మహిర్‌తో పాటు 30 మంది జవాన్‌లు పాల్గొని రక్తదానం చేశార. ఈ కార్యక్రమంలో డా.మల్లేశ్వరరావు, లాబ్ టెక్నీషియన్ చందు, శ్రీనివాసరావు, సీఆర్పీఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు.

## చిన్ననల్లబెల్లి గ్రామంలో వైద్యశిభిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారి డా.రేణుకారెడ్డి ఆధ్వర్యంలో చిన్ననల్లబెల్లి గ్రామంలో మంగళవారం ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది గ్రామంలో ఇంటింటికి సర్వే నిర్వహించి యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించారు. వైద్యశిభిరానికి వచ్చిన ప్రజలతో డా.రేణుకారెడ్డి మాట్లాడుతూ .. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరం అని, దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉంచకూడదని, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడేను నిర్వహించుకోవాలని, దోమతెరలను వినియోగించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ వైద్యశిభిరంలో 62 మందిని పరీక్షించి ఆరుగురు జ్వరపీడితుల వద్ద రక్తపూతలు సేకరించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇద్దరు గర్భిణీలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి హనుమంత్, హెచ్.వీ.శారద, పీహెచ్‌ఎన్ వెంకటనర్సమ్మ, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఎం.ఎల్.హెచ్.వీ.నలంద, పర్ణశాల వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పలువురు ఆశావర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా సికిల్‌సెల్ ఎనీమియా స్క్రీనింగ్ పరీక్షలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని మెడికల్ కాలనీలో మంగళవారం వైద్యసిబ్బంది సికిల్‌సెల్ ఎనీమియా వైద్యపరీక్షలను ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా నిర్వహించారు. 40 సంవత్సరాలలోపు మహిళలకు రక్తపరీక్షలు చేసి రక్తపూతలను సేకరించారు. ఈ కార్యర్కమంలో ఏఎన్‌ఎం బాలనాగమ్మ, ఆశావర్కర్ సుజాత, జీ.పద్మావతి, మల్లిక, రమణ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన క్రికెట్ క్రీడాకారులు

### -రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి ప్రాణాలు కాపాడిన క్రీడాకారులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్ద ఆర్లగూడెం గ్రామశివారులో రోడ్డు ప్రమాదంలో గాయపడి స్పృహ కోల్పోయిన ఒక యువకుడిని పర్ణశాల యూత్ క్రీడాకారులు సకాలంలో స్పందించి అతని ప్రాణాలను కాపాడి మానవత్వం చాటుకున్నారు. వివరాలలోకి వెళితే వాజేడు మండలం వెంచర్లపల్లి గ్రామానికి చెందిన సోడి గణేష్ అనే యువకుడు ద్విచక్రవాహనంపై మారాయిగూడెం వైపు వెళ్తుండగా ప్రమాదవశాత్తు పెద్దఆర్లగూడెం గ్రామశివారులో కింద పడ్డారు. దీంతో అతని తలకు తీవ్రగాయమై రక్తస్రావం అయ్యింది. మారాయిగూడెం గ్రామం వైపు నుంచి పర్ణశాల వెళ్తున్న పర్ణశాల యూత్ క్రీడాకారులు రోడ్డుపై పడిపోయి గాయపడిన యువకుడిని చూసి 108కు సమాచారం ఇచ్చారు. 108 రావడం ఆలస్యం అవుతుండడంతో తమ వాహనంలోకి తీసుకుని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో 108 ఎదరవ్వడంతో ఆ 108 వాహనంలో అతనిని ఎక్కించారు. దీంతో 108 గాయపడ్డ వ్యక్తికి ప్రాథమిక చికిత్సలు నిర్వహించగా .. అతడు స్పృహలోకి వచ్చాడు. గాయపడిన వ్యక్తిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం. సకాలంలో స్పందించి మానవత్వం చాటుకున్న పర్ణశాల యూత్ క్రీడాకారులు తెల్లం హరికృష్ణ, వాగే భరత్‌కుమార్, శివకుమార్, దుర్గాతరుణ్‌రెడ్డి, శివరాం, సందీప్‌రెడ్డి, చరణ్, అభిరాం, విజయ్‌లను పలువురు అభినందించారు.

## మల్లు స్వరాజ్యంకు సీపీయం ఘననివాళి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ప్రజా వర్గ పోరాటాలను ముందుకు తీసుకుపోవడమే అమరజీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యంకు మనం ఇచ్చే ఘననివాళి అని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మహిళా ఉద్యమ నేత కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి కార్యక్రమాన్ని సీపీయం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన స్థానిక చంద్రావు భవన్ నందు జరిగింది. ముందుగా మల్లు స్వరాజ్యం చిత్రపటానికి మచ్చ వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుఉల ఎం.బీ.నర్సా రెడ్డి, కే.బ్రహ్మాచారి, పార్టీ సీనియర్ నాయకులు జీ.ఎస్.శంకరావు, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటరామారావు, నాదెళ్ళ లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు, ఎన్.నాగరాజు, శాఖ కార్యదర్శి జీ.నాగలక్ష్మి, మురళీకృష్ణ, ముత్తయ్య, రాయల రాములు, తదితరులు పాల్గొన్నారు.



## ఈద్గా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మైనార్టీల ప్రార్థనాస్థలం ఈద్గాతో పాటు కబరస్థాన్, క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని కోరుతూ బూర్గంపహాడ్ మండలం జింకలగూడెం గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం సమర్పించారు .ఈ మేరకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులతో పాటు మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరెడ్డి, మొరంపల్లి బంజర మాజీ ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరెడ్డి, పినపాక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలికి ఎమ్మెల్యే పాయం ఘననివాళి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తేజావత్ సూర్యం మృతిచెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం పార్థివదేహన్ని సందర్శించి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మొరంపల్లిబంజర మాజీ ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## భద్రాద్రి రామయ్యకు భారీ విరాళం

భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త:



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో గోశాల వద్ద గల కౌంటైనర్‌కు గాను రూ.5లక్షల విరాళాన్ని దాతలు సమర్పించారు. వివరాలోకి వెళ్లగా పసుమర్తి రామారావు జ్ఞాపకార్ధం భార్య లక్ష్మీకుమారి, పెద్ద కుమారుడు దిలీప్ శ్రీలక్ష్మి దంపతులు, చిన్న కుమారుడు బాలాజీ షరన్య దంపతులు ఈ విరాళాన్ని దేవస్థాన కార్యనిర్వహణ అధికారి ఎల్.రమాదేవికు మంగళవాఆరం సమర్పించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు శ్రీ స్వామివారి అంతరాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహింపజేసి శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

# కోఆప్షన్ సభ్యుడిగా హుస్సేన్ నియామకం పట్ల హర్షం



**మధిరరూరల్, మార్చి 19, ప్రభాతవార్త:** మధిర మండల కోఆప్షన్ సభ్యుడిగా జాకీర్ హుస్సేన్ నియమించటం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మధిర మండలంలో కాంగ్రెస్ పార్టీ మొదటి గెలుపని, రాబోయే రోజుల్లో మధిర మండల, పట్టణంలో అన్ని పదవుల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగిస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో వందరోజుల్లోనే గ్యారెంటీ పథకాలను అమలుచేసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. మధిర నియోజకవర్గంలో లింక్ రోడ్ల నిర్మాణానికి రూ.350కోట్లు మంజూరు చేసి వెంటనే శంకుస్థాపన చేయడం కూడా జరిగిందన్నారు. రాబోయే కాలంలో మధిర నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు భట్టి విక్రమార్క కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండెం లలిత, నాయకులు ఆవుల తులిశమ్మ, అయిలూరి రామకోటమ్మ, చిలకపర్తి జయరాజు, దారా బాలరాజు, రవి, షేక్.జహంగీర్, చిలివేరు బుచ్చిరామయ్య, షేక్.బాజీ, కర్నాటి రామారావు, నిడమానూరి వంశీకృష్ణ, తలుపుల వెంకటేశ్వర్లు, పత్తేపురపు సంగయ్య, ఆవుల కిరణ్, కోట దేవడ్, బొల్లెద్దు రాజేందర్, అయిలూరి సత్యనారాయణరెడ్డి, మైలవరపు చక్రీ, ఆదిమూలం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# బోనకల్ నడిబొడ్డులో దర్జాగా కబ్జా

**ప్రభుత్వ స్థలాల్లో బండికొట్లు**

**ఎవరు తీస్తారో చూస్తాం**

**ఆక్రమదారుల సవాల్**

**కలెక్టర్ ఆదేశాలతో**

**ఆక్రమణదారులకు నోటీసులు**

**అధికారుల పాత్రపైనా**

**అనుమానాలు**

**చేతులు మారుతున్న నగదు**







**బోనకల్, మార్చి 19, ప్రభాతవార్త** నీకు రోడ్డు కావాలా? రోడ్డు పక్కన స్థలం కావాలా.. చెప్పండి చిటికెలో మీకు ఆ స్థలాన్ని



అప్పగిస్తాం అంటున్నారు బోనకల్ మండల కేంద్రంలోని కొందరు దళారులు. ఎక్కడో మారుమూల ప్రాంతం కాదు. జిల్లాలో రాజకీయ చైతన్యవంతమైన మండలంగా పేరు ఉన్న బోనకల్ మండలం అది. జిల్లా కేంద్రానికి 30 కిలో మీటర్ల దూరంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న ఆర్‌ఓబి ప్రాంతం. నిత్యం అధికారులు, ప్రజాప్రతినిధులు, మంత్రులు సైతం ఈ మార్గం గుండానే ప్రయాణిస్తుంటారు. అయినా రోడ్ల వెంట స్థలాలను కబ్జా చేసుకోండి అంటూ దర్జాగా దళారులు ఇస్తున్న ప్రోత్సాహంతో బోనకల్ ఆర్‌ఓబి రోడ్డు పక్కన కబ్జాలు దర్జాగా జరుగుతున్నాయి. రాజకీయ నాయకులు, అధికారులు మౌనం వహించడం వెనుక వారి పాత్ర ఉందేమోనన్న విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. బోనకల్ ఆర్వోబికి రెండు పక్కలా ఉన్న సర్వీసు రోడ్లు, ఆర్‌ఓబి ఖానాల కింద గతంలో ఉన్న ఆక్రమణలను కలెక్టర్ వివి.గౌతమ్ ఉక్కుపాదంతో తొలగించి అందరి మన్ననలను పొందారు. ఆర్‌ఓబి కానాల కింద గ్రీన్‌పార్కు క్రీడా పరికరాల ఏర్పాటుతో పాటు బస్సులు ఆగేందుకు వాహనాలు పెట్టుకునేందుకు పార్కింగ్ సౌకర్యాలను కల్పించారు. కలెక్టర్ ఆదేశాలు అమలైనందుకు మండల వాసులు ఎంతగానో సంతోషించారు.కానీ గత నెల రోజులుగా అందరూ దళారుల ప్రోత్సాహంతఓ ఆర్‌ఓబి కానాల కింద గతంలో ఆక్రమణలకు పాల్పడిన రీతిలోనే మళ్లీ కబ్జాలు జరుగుతున్నాయి. బడ్డీకొట్లు, తోపుడు బండ్లు పెట్టడం వల్ల వాహనదారులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. జిల్లా కలెక్టర్ కలల సాకరంగా ఉన్న ఆక్రమణలు లేని ఆర్‌ఓబి నేడు కబ్జా కోరల్లో చిక్కుకుంది. అధికారుల అండదండలతోనే ఇదంతా జరుగుతుందని రెవెన్యూ, పోలీసు, పంచాయతీ శాఖల అధికారులు ఏమీ పట్టించుకోకుండా ఉండడం వెనుక పెద్ద తలకాయలు ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాస్తవ పరిస్థితులను పరిశీలించి రోడ్డుపై ఉన్న ఆక్రమణలు తొలగించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ అనే కథనం వార్త పత్రికలో ప్రచురితం కావడంతో జిల్లా కలెక్టర్ స్పందించి



బడ్డీ కొట్లు వెంటనే తీసేయాలని మండలాధికారులను ఆదేశించారు. వారు మాత్రం ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి భూ ఆక్రమణదారుల భరతం పట్టాలని సామాన్యులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నారు.

## సీజ్ చేసిన వస్తువులను పోర్టల్‌లో నమోదు చేయాలి

**భువనగిరి ప్రభాతవార్త:** ఎన్నికల నిబంధనల ప్రకారం సీజ్ చేసిన వాటిని ఎలక్షన్ సీజర్ మేనేజిమెంట్ సిస్టమ్ పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే నోడల్ అధికారులకు సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు, స్టాటిస్టికల్ సర్వైలైన్స్ టీముల నిఘా, పర్యవేక్షణలో పట్టుకున్న డబ్బు, మద్యం, బంగారం, డ్రగ్స్ విలువైన వస్తువుల వివరాలను పోర్టల్‌లో సకాలంలో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేష్ చంద్ర, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు.






మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ రిఫరీగా మోహన్

**ఎర్రుపాలెం, మార్చి 19, ప్రభాతవార్త:** మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఈనెల 23నుంచి 27వతేదీ వరకు జరగనున్న జాతీయస్థాయి హ్యాండ్‌బాల్‌చాంఫియన్‌షిప్ రిఫరీగా ఖమ్మంజిల్లా ఎర్రుపాలెం మండలం మామునూరు గ్రామానికి చెందిన వరికూటి మోహన్ వ్యవహరించను న్నాడు. ఈ విషయాన్ని హ్యాండ్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రటరీ, తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ శ్యామల పవన్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర రిఫరీ బోర్డు చైర్మన్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.గత 20సంవత్సరాలుగా మోహన్ పలుమార్లు జాతీయస్థాయిలో రిఫరీగా, జాతీయస్థాయి పోలీస్ క్రీడల్లో న్యాయనిర్ణేతగా వ్యవహరించి ఉతనతమ అవార్డు పొందారు. ఈ సందర్భంగా మోహన్‌ను ఖమ్మంజిల్లా సీనియర్ క్రీడాకారులు, అసోసియేషన్ సంఘాలు, పేబ్యాక్ సొసైటీ సభ్యులు జంగా లక్ష్మణ్‌రావు, కనకయ్య, జైపాల్, శ్రీనివాసరావు, జర్నలిస్టు వేణుగోపాలరావు, గ్రామస్థులు అభినందించారు.




## నిరుపేదకు నిత్యావసరాల పంపిణీ



**మధిరరూరల్, మార్చి 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాటూరు విద్యానగర్ కాలనీకి చెందిన పుట్టా సుధాకర్ గత కొంతకాలంగా ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న జైభీమ్ రావ్ భారత్ పార్టీ తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పుల శ్రీనివాసరావు, హెల్త్‌సూపర్‌వైజర్, ఎన్‌పీఎన్‌సీడీ నోడల్ అధికారి భాస్కర్‌రావు సుధాకర్ కుటుంబానికి 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఆరోగ్యపరంగా మంచి వైద్యసేవలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## విశ్వబ్రాహ్మణ సంఘానికి పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలి

**బోనకల్, మార్చి 19, ప్రభాతవార్త** విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘ కార్పొరేషన్‌కు పాలకవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల హన్మాండ్లు చారి ఆధ్వర్యంలో మంగళవారం సంఘం నాయకులు హైదరాబాద్‌లో బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. హన్మాండ్లు మాట్లాడుతూ 2009 లోనే విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ కార్పొరేషన్‌కు జీఓ ఇవ్వడం జరిగిందని, కాని పాలక వర్గాన్ని ఏర్పాటు చేయకపోవడం వలన విశ్వ బ్రాహ్మణులకు ఎలాంటి లాభం చేకూరలేదని, నేడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్‌కు పాలకవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేసి విశ్వబ్రాహ్మణులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. తెలంగాణలో సుమారు 30 లక్షల మంది విశ్వ బ్రాహ్మణులు ఉన్నారని అందులో సగం మంది చేతివృత్తిమీద ఆధారపడి జీవిస్తున్నారని, నేడు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో చేతివృత్తుల చేసే వారికి సరైన జీవనోపాధి దొరకక పూట గడవడమే కష్టంగా ఉందన్నారు. అలాంటి చేతివృత్తుల వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి పూర్ణచారి, అంబారుపేట భార్గవి, దేవరకొండ రమాదేవి, కన్నెకంటి సైదాచారి, అబ్బురపుడి నాగమణి, భారతి, జ్యోతి, రావుట్ల సత్యనారాయణ చారి, పంతంగి శ్రీనివాసచారి, ( రావుట్ల వెంకటాచారి ) తాటికొండ విషజ్ఞ చారి, మండల నాయాకులు బంగారు అప్పలాచారి, చిట్టినోజు సతీష్‌చారి, రావుట్ల లక్ష్మణచారి, గంటల వెంకటాచారి, తోగోటి కోటాచారి, గంటల అంజాచారి, ముత్యాల కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన యువకులు

కొత్తగూడెం అర్బన్, మార్చి 19 - (ప్రభాతవార్త):



అత్యవసర సమయంలో రక్తదానం చేసి అందరికీ శభాష్ అనిపించుకుంటున్నారు రామవరం అమ్మ బ్లడ్ ట్రస్టు సభ్యులు... సోమవారం రాత్రి విజయవాడలోని ఆంధ్రా హార్ట్ అండ్ బ్రెయిన్ సర్జరీ హాస్పిటల్లో 62 ఏళ్ల వయస్సు కలిగిన మహిళకు ఓపెన్ హార్ట్ సర్జరీ ఆపరేషన్ కోసం అత్యవసరంగా ఏ పాజిటీవ్ బ్లడ్ కావాల్సి వచ్చింది. ఈ విషయాన్ని సదరు మహిళ కుటుంబ సభ్యులు రామవరం అమ్మ బ్లడ్ ట్రస్టు ఫౌండర్ రంజిత్‌కు సమాచారం ఇవ్వడంతో ఆయన వెంటనే స్పందించారు. ట్రస్టు ఫౌండర్ రంజిత్‌తో పాటు మొగరం శివలు విజయవాడకు బయల్దేరి వెళ్లి అర్ధరాత్రి 12 గంటల సమయంలో రక్తదానం చేశారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావాల్సిన వారు తమను సంప్రదించగానే వెంటనే స్పందించి దూరాభారం అనికూడా ఆలోచించకుండా రక్తదానం చేస్తున్న ట్రస్టు సభ్యులను పలువురు అభినందిస్తున్నారు.

# నేడు జెడ్పీ స్థాయిసంఘాల సమావేశం

కొత్తగూడెం, మార్చి 19 - (ప్రభాతవార్త):

జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘాల సమావేశం బుధవారం జరగనుందని జెడ్పీ సీఈవో ప్రసూనరాణి తెలిపారు. జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు గ్రామీణాభివృద్ధి స్థాయి కమిటీ, 11 గంటలకు విద్య, వైద్య కమిటీ, 11.30 గంటలకు మహిళా సంక్షేమ కమిటీ, 12 గంటలకు వ్యవసాయ స్థాయి కమిటీ, మధ్యాహ్నం 2.30 గంటలకు పనుల స్థాయి కమిటీ, 2.30 గంటలకు సాంఘిక సంక్షేమ స్థాయి కమిటీ, 3.30 గంటలకు ప్రణాళిక, ఆర్థిక సాయికమిటీ సమావేశం జరగనుందన్నారు. ఈ సమావేశానికి జెడ్పీటీసీలు, శాశ్వత ఆహ్వానితులు, సంబంధిత జిల్లా అధికారులు హాజరుకావాలని కోరారు.

# ఉద్యోగ నోటిఫికేషన్‌కు వ్యతిరేకంగా హెడ్డాఫీస్ ఎదుట ధర్నా



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 19 - (ప్రభాతవార్త):

సింగరేణి యాజమాన్యం ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థి, యువజన సంఘం, ఎస్ఎఫ్ఐ మిగతా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో హెడ్డాఫీస్ ముందు ధర్నా చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం మాట్లాడుతూ... యాజమాన్యం అనాలోచితంగా పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తుందని తొందరగా ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ ఉద్యోగాల నోటిఫికేషన్ తప్పులతడకగా విడుదల చేసిందని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఇంటర్నల్ ఉద్యోగాలకు 33 శాతం రిజర్వేషన్ ఎక్స్‌టర్నల్ అభ్యర్థులకు 66 శాతం సింగరేణిలో ఖాళీలను భరీనత చేయాలని చాలా పోస్టులను యాజమాన్యం ఇంటర్నల్ అభ్యర్థులతో నింపడం వల్ల చదువుకున్న యువత మహిళలు చాలా అన్యాయమైపోతారని, వెంటనే ఈ నోటిఫికేషన్‌ను ఆపివేయాలని, లేకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎక్స్‌టర్నల్ పోస్టుల్లో ఫౌండ్రిమెన్, మౌల్డర్ ట్రైనీ అభ్యర్థులకు అన్యాయం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 19 - (ప్రభాతవార్త):

సింగరేణిలో వెలువడిన ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్‌లో ఫౌండ్రిమెన్, మౌల్డర్ ట్రైనీ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, ఫౌండ్రిమెన్, మౌల్డర్ టెక్నికల్ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఐటీఐలోని ఈ రెండు ట్రేడ్‌లు పూర్తి చేసిన వారికి సింగరేణిలో ఒక్క పోస్టు కూడా కేటాయించడం లేదని, ఇలాంటి నోటిఫికేషన్ ఎప్పుడు సింగరేణిలో చూడలేదన్నారు. ఈసారి నోటిఫికేషన్ కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న ఫౌండ్రిమెన్, మౌల్డర్ అభ్యర్థులకు ప్రభుత్వం చాలా అన్యాయం చేసిందని అన్నారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ బలరాంను కలిసి వినతి పత్రం అందించారు.

# రామవరం కమ్యూనిటీ హాల్‌లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి



కొత్తగూడెం అర్బన్, మార్చి 19 - (ప్రభాతవార్త):

సింగరేణి కార్మిక ప్రాంతమైన రామవరం కమ్యూనిటీ హాల్ ఓపెన్ స్టేజ్, షెడ్డు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అన్నారు. ఏరియా జీఎం శాలెంరాజును కలిసి మాట్లాడారు. రామవరంలోని కమ్యూనిటీ హాల్‌లో ఓపెన్ స్టేజ్, షెడ్డు, టైల్స్, డైనింగ్ హాల్‌ను ఎత్తు లేపడం, టైల్స్, డైనింగ్ హాల్ చుట్టూ మెష్, కుకింగ్ హాల్ చుట్టూ మెష్ ఏర్పాటు చేయాలని, డైనింగ్ హాల్, కుకింగ్ హాల్, కోతులతో ఇబ్బందికరంగా ఉండటంతో మెష్, డోర్ల తప్పనిసరిగా బిగించాలని, హాల్ లోపలి భాగంలో ఫాల్ సీలింగ్, పాత టైల్స్, మెయిన్ గేట్ ముందు ఆవులు రాకుండా రైలింగ్, రౌండ్ గేట్ త్వరలో ఏర్పాటు చేయాలని కోరారు.

# పోలింగ్ బూత్‌లను పరిశీలించిన తహసీల్దార్



చండ్రుగొండ, మార్చి 19 - (ప్రభాతవార్త):

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తహసీల్దార్ సంధ్యారాణి మంగళవారం పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. మండలంలోని మొత్తం 27 బూత్‌లను ఆమె పరిశీలించి సదుపాయాల కల్పనపై సిబ్బందితో సమీక్షించారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ అక్బర్ ఉన్నారు.

# నైజాం నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా పోరాడిన వీర మహిళ మల్లు స్వరాజ్యం



చండ్రుగొండ, మార్చి 19 - (ప్రభాతవార్త):

నైజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ గడీల పాలనను కొనసాగించబోమని వ్యతిరేకించిన వీరమహిళ కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అని సీపీఎం మండల కమిటీ సభ్యుడు రామదుగు వెంకటాచారీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాయి రాజా అధ్యక్షతన జరిగిన మల్లు స్వరాజ్యం వర్ధంతిలసామె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిజాం నిరంకుశ వైఖరి ఘడీలు, భూస్వాములు, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తెచ్చారన్నారు. దీంతో నైజాం ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు పెరగడంతో ఆమెను పట్టిస్తే నజరానా బహుమతిగా ఇస్తామని అప్పటి నైజాం ప్రభుత్వం ప్రకటించిందని, అయినా కూడా ఎక్కడ భయపడకుండా మక్కువోని దీక్షతో ముందుకు సాగి నాలుగు లక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంచిపెట్టడంతో కీలకపాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో పెదిరిని వేణు, విప్పర్ల వెంకటేశ్వర్లు, అబ్దుల్ రెహమాన్, జక్కంపూడి శ్రీనివాసరావు, వనమా వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# కాంగ్రెస్ పట్టణ మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దావూద్



కొత్తగూడెం అర్బన్, మార్చి 19 - (ప్రభాతవార్త):

కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం మైనార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎండీ దావూద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య ఆదేశాల మేరకు డీసీసీ మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ కరింపాషాలు అధికారికంగా ప్రకటించారు. నియామక పత్రాన్ని మంగళవారం పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, జేబీ శౌరి, మైనార్టీ నాయకులు ఎండీ గౌస్, షకీల్, యాకూబ్, అస్లాంలు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా దావూద్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం శ్రమించే వారికి ఎప్పుడూ పార్టీ సందర్భాన్ని బట్టి సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. మైనార్టీ వర్గాల ప్రజల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తానని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏజెన్సీలో వందశాతం ఉద్యోగాలు స్థానిక గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలి



కొత్తగూడెం, మార్చి 19 - (ప్రభాతవార్త):

ఏజెన్సీలో వందశాతం ఉద్యోగాలు స్థానిక గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలని న్యాయవాది, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ ఏజెన్సీలో వందశాతం గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలని రాజ్యాంగం 5వ షెడ్యూల్‌లోని ఆర్టికల్ నంబర్244(1)ను అనుసరించి ఏజెన్సీ ప్రాంతంలో వందశాతం ఉద్యోగాలు స్థానిక గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలన్నారు. బస్టాండ్ సెంటర్‌లో జరిగినసమావేశంలో ఆయన కరపత్రాలు విడుదల చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన చట్టాలు అమలుకు నోచుకోవడంలేదని, విద్యా ఉద్యోగ నియామకాల్లో నేటికీ గిరిజనులు నెట్టివేయబడుతున్నారని, డీఎస్సీలో ఏజెన్సీ ప్రాంతంలోని ఉద్యోగ నియామకాలు వందశాతం గిరిజన నిరుద్యోగ అభ్యర్థులతోనే భర్తీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగీలాల్ నాయక్, మోహన్ నాయక్, రవి నాయక్, సురేష్, హనుమంతు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి ఇన్వర్టర్ వితరణ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 19 - (ప్రభాతవార్త):

ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు దారా నగేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయానికి ఆర్యవైశ్య సంఘం సమక్షంలో ఇన్వర్టర్ వితరణ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దారా నగేష్ మాట్లాడుతూ... జిల్లా గ్రంథాలయంలో గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు జిల్లా గ్రంథాలయానికి వచ్చి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థుల అవసరాలు నిమిత్తం ఇన్వర్టర్‌ను వితరణ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు వరలక్ష్మీదేవి, మణిమృదుల, ఆఫీస్ ఇంచార్జి నవీన్‌కుమార్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు దారా రమేష్, కొయ్యడ నగేష్, నరేంద్రుల రుషికుమార్, జూలూరి ఆనంద్, దారా శ్రీను, గణేష్, కిరణ్‌లు పాల్గొన్నారు.

## బార్డర్ చెక్‌పోస్ట్ వద్ద ముమ్మర వాహన తనిఖీలు

కాళేశ్వరం, మార్చి 19, ప్రభాతవార్త




మహాదేవపూర్ మండలం కాళేశ్వరం అంతర్ రాష్ట్ర బార్డర్ చెక్‌పోస్ట్ వద్ద ఎస్సై భవాని సేన్ ఆధ్వర్యంలో ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. రెండు రోజుల క్రితం మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్ నేపథ్యంలోబార్డర్ చెక్ పోస్ట్ వద్ద రెండు రాష్ట్రాల నుండి వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సరియైన పత్రాలు లేని వాహనాలకు జరిమాన విధించారు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అనుమానితులని విచారించి వదిలేశారు. ఈ కార్యక్రమంలో సివిల్, సి ఆర్ పి ఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రశాంతత కోసం సహకరించాలి

-చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్

చిట్యాల, మార్చి 19, ప్రభాతవార్త



రానున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరించాలని సీఐ మల్లేష్ యాదవ్ కోరారు. చిట్యాల సర్కిల్ పరిధిలోని చిట్యాల, మొగుల్లపల్లి, టేకుమట్ల మండలాల లోని రౌడీ షీటర్లకు ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మల్లేష్ యాదవ్ మాట్టాడుతూ గతంలో తెలిసి తెలియక తప్పులు చేసి ఉండవచ్చుని, వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు. ప్రస్తుతం గ్రామాలలో ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. ఎన్నికల నిర్వహణకు ఆటంకాలు కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సదస్సులో చిట్యల, మొగుళ్లపల్లి, టేకుమట్ల ఎస్సైలు షాఖాన్, అశోక్ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో టెన్త్ విద్యార్థికి తీవ్ర గాయాలు

కాటారం, మార్చి 19, ప్రభాతవార్త



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో ఈ రోజు ఉదయం విషాద ఘటన చోటు చేసుకుంది. కొత్తపల్లి గ్రామానికు చెందిన తోటపల్లి అక్షయ టెన్త్ పరీక్షలు రాసేందుకు పరీక్షా కేంద్రం కాటారంలోని ఉన్నత పాఠశాలకు వెళ్తోంది. తోటపల్లి అక్షయ సోదరులు రాజేశ్, తరుణ్‌తో కలిసి మోటార్ సైకిల్ మీద ముగ్గురు పరీక్షా కేంద్రంనకు వెళ్తుండగా 353 సి జాతీయ రహదారిపై బయ్యారం ఎక్స్ రోడ్ వద్ద అదుపుతప్పి కల్వర్టు ను మోటార్ సైకిల్ ఢీకిన్నది. ఈ ఘటనలో పదో తరగతి పరీక్ష రాయడానికి వెళ్తున్న విద్యార్థిని తోటపల్లి అక్షయ కు తీవ్ర గాయాలయ్యాయి. కోమాలోకి వెళ్లినట్లు సమాచారం. చికిత్స కోసం భూపాలపల్లి లో వంద పడకల ఆసుపత్రికి తరలించారు.బైకు నడుపుతున్న రాజేశ్ కు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన అక్షయ ఆరోగ్య పరిస్థితి ఆందోలనకరంగా ఉన్నట్లు తెలిసింది.

## మంత్రి సురేఖను కలిసిన జంగా రాఘవరెడ్డి

వరంగల్ కలెక్టరేట్, మార్చి 19 ప్రభాతవార్త :

తెలంగాణ స్టేట్ కో ఆపరేటీవ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా జంగా రాఘవరెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖమంత్రి కొండా సురేఖను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి కొండాసురేఖ జంగా రాఘవరెడ్డిని అభినందించారు.

## అహ్మద్ సేవలు అభినందనీయం

## - ఘనంగా సన్మానించిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్

పాల్వంచ, మార్చి 19 - ప్రభాతవార్త:



పాల్వంచ నేతాజీ యువజన సంఘం అద్యక్షుడు ఎస్‌జేకే అహ్మద్ సేవలు అభినందనీయమని టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో పాల్వంచ పట్టణానికి చెందిన నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు అహ్మద్‌ను ఆయన ఘనంగా సన్మానించారు. కరోనా కష్టకాలంలో పేదలకు అహ్మద్ ఆదుకున్న తీరును ఆయన ప్రశంసించారు. నేతాజీ యువజన సంఘాన్ని స్థాపించి 30 ఏళ్లుగా సమాజానికి నిస్వార్ధ సేవలందసిత్తున్నారని అన్నారు.

## ఎంపీ నామా కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్న మండల నాయకులు



చుంచుపల్లి, మార్చి 19 - ప్రభాతవార్త:

హైదరాబాద్ హెచ్ఐసీసీలో జరిగిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు కుమారుడు వివాహ రిసెప్షన్‌లో చుంచుపల్లి ఎంపీపీ బదావత్ శాంతి, సీతారాములు దంపతులు పాల్గొన్నారు. వధూవరులను ఆశీర్వదించారు. కొత్తగూడెం కో ఆపరేటీవ్ సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మోరె భాస్కర్‌రావు, సంకుబాపన అనుదీప్, బంగారి మహేష్, శ్రీకాంత్ నాయక్ పాల్గొన్నారు.

## నేటీ పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారు



కొత్తగూడెం, మార్చి 19 - ప్రభాతవార్త:

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముగిపు వేడుకలు కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు హాజరయ్యారు. మహిళలు నేటి పోటీ ప్రపంచంలో టెక్నాలజీతో పోటీపడి మరి అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని మహిళలు ఉద్యోగాల్లో, రాజకీయాల్లో, కుటుంబ పోషణలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని, ఉద్యోగస్తులైన మహిళా అధికారులు తమ ఉద్యోగ బాధ్యతలతో సహా కుటుంబ పోషణ కూడా చూసుకుంటూ ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మహిళా అధికారులను



సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంగం వెంకటపుల్లయ్య, డాక్టర్ విజయ్‌కుమార్, కష్టాల వెంకటేశ్వర్లు, బి.దస్రు, అబ్రహాం, తిరుపతి, కనకదుర్గ, దుర్గమ్మ, రుక్మిణి దేవి, విజేత తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## యువత దుర్వ్యసనాలు దూరం పెట్టి క్రీడల పట్ల ఆసక్తి చూపాలి



పాల్వంచ అర్బన్, మార్చి 19 - ప్రభాతవార్త:

యువత దుర్వ్యసనాలకు గురికాకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ క్రీడానైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాలశ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని నారాయణరావుపేటలో 15 రోజుల పాటు నిర్వహించిన టీవీఎన్ మెమోరియల్ క్రికెట్ కప్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. నారాయణరావుపేట ప్రాంత ప్రముఖులు మేకా త్యాగరాజు, కోళ్ల వెంకటేశ్వరరెడ్డి, దేవరకొండ సురేష్, రేగలగడ్డ చంద్రశేఖర్, కొల్లు వెంకటరెడ్డి, యర్రబోతు పుల్లయ్య కరోనా కాలంలో మరణించారని, వారిజ్ఞాపకార్ధం ఈ క్రికెట్ పోటీలు గ్రామస్తులు యర్రబోతు సంతోష్‌కుమార్, గండమళ్ల అఖిల్, కాటారపు వంశీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో విజేతలకు కొత్వాల బహుతులు అందించారు. యువత క్రీడల పట్ల ఆసక్తి చూడం వల్ల వారు రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా వారికి క్రీడల రిజర్వేషన్ వర్తిస్తుందని, క్రీడల్లో పాల్గొనడం వల్ల యువతలో దాగి ఉన్న శక్తి సామర్థ్యాలు బయటకు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, తోట దేవీప్రసన్న, కొండం వెంకన్న, శారద, యర్రపోతు సంతోష్‌కుమార్, అఖిల్, కాటారపు వంశీ, నాయకులు దారా చిరంజీవి, పర్వా సురేందర్‌రెడ్డి, ఉండేటి శాంతిర్ధన్, మోదుగు రత్నాకర్, వివిద గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్‌లో విద్యార్థుల హవా



పాల్వంచ అర్బన్, మార్చి 19 - ప్రభాతవార్త:

పాల్వంచలోని కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ ఫైనల్ లెవల్‌లో హవా చూపించారు. 5వ తరగతికి చెందిన సాత్విక్ 2వ బహుమతి, 6వ తరగతికి చెందిన చురుకూరి రిషితి 4వ బహుమతి, 3వ తరగతికి చెందిన లునావత్ నిక్షిత్ 5వ బహుమతి సాధించారు. వీరితో పాటు 34 మంది విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులు, 200 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్లు అందుకున్నారు. వీరిని ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, డీన్ నాగేశ్వరరావు, సీ ఇంచార్జి నాగబాబు, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం జయప్రకాష్‌లు విజయం సాధించిన విద్యార్థులను, పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# మా బాస్ 'సరైనోడు'

**ఏ కష్టమొచ్చినా ఆయన చూసుకుంటారు**

**గతం కంటే పాలన మరింత వేగవంతం**

**ప్రతిరోజు సభలు,సమావేశాల్లో కుటుంబ సభ్యుల్లా కలిసి ఉంటున్నాం**

**నా చుట్టూ ఇప్పుడిప్పుడే సిటీ వాతావారణం వచ్చేస్తోంది**

**సమీకృత కార్యాలయాల మనోగతం**



**ఖమ్మం,మార్చి19, ప్రభాతవార్త:-**

ప్రజాపాలనకు వేదికగా... అధికార యంత్రాంగ కార్యకలాపాలకు దిక్సూచిగా... కష్టంవచ్చినోళ్లని దారిచూపే మార్గంలా నేనున్నాను.సమీకృత కార్యాల యాల సము దాయం నూతన కలెక్టరేట్‌గా నాకు నామ కరణం చేశారు. ఇప్పటి వరకు ప్రజల బాధలు వారి కష్టాలు మాత్రమే మీరు విన్నారు. కానీ నా కంటూ ఓ మనోగతం ఉంటుంది కదా దానిని మీకు తెలియజేయడం నా బాధ్యతగా భావిస్తు న్నాను.ఈ రోజు నా మనోగతాన్ని మీ అందరితో పంచుకోవాలని మీ చెంతకు వచ్చాను (నూతన కలెక్టరేట్ భవనం). గతంలో నన్ను జిల్లా కలెక్టరేట్‌గా పిలిచే వారు. గడిచిన ప్రభుత్వం నూతనంగా ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒక సముహాంలా చేసి ఊరికి చివరనా సమీకృత కార్యాలయాల సముదాయం(నూతన కలెక్టరేట్) గా తీర్చిదిద్ది ఒక వేదికగా ఏర్పాచారు.

**-మా బాస్ సరైనోడే-**

మా బాస్ జిల్లా కలెక్టర్ నిత్యం అందుబాటులో ఉంటూ తన అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నారు.రాష్ట్ర స్థాయిలో ఏ చిన్నపాటి ఆదేశాలు వచ్చిన వెంటనే వాటిని గాడిలో పెట్టేందుకు వివిధ శాఖల అధికారుల యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి తక్షణమే సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. గతంలో పాత కలెక్టరేట్‌లో ఆ పరిస్థితి అంతగా ఉండేది కాదు. ఆ రోజుల్లో రాష్ట్ర స్థాయి నుంచి ఏమైనా సమాచారం వస్తే అవి ఆచరణలో పెట్టేందుకు జిల్లా స్థాయిలో అన్ని శాఖల అధికారులకు సమాచారం చేరవేసి దానికి సంబంధించిన ప్రగతి నివేదికలను తయారు చేయించి సభలో చర్చించటానికి దాదాపు వారం పది రోజులు గడువు పట్టేది. నేడు ఆ పరిస్థితి లేదు.మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ఏ రోజు వెలువడిన ఆదేశాలను అదే రోజు ఈ మందిరంలో సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు.నాకు చాలా సంతోషంగానే ఉంది. ఒక ప్రభుత్వ కార్యాలయంలో అధికారులను సమన్వయం చేయాలంటే ఖచ్చితంగా ఉండేది. కాని అనేక ప్రభుత్వ కార్యాలయాలను ఒక వేదికగా చేసి వందలాది మంది అధికారులు,ఒకే చోట విధులు నిర్వహించే క్రమంలో అనేక ఒడిదొడుకులు వస్తుంటాయి.వారిని కంట్రోల్ పెట్టాలంటే కష్టతరమే.కానీ ఇక్కడ ఆ పరిస్దితి లేదు. నోరు మెదిపే పరిస్థితి ఇక్కడ రానే రాదు. ఎవరి పనులు వారు చేసుకోవాల్సిందే. డ్యూటీ సమయంలో బయట ముచ్చట్లు పెడతానంటే కుదరదు.సమయానికి విధుల్లోకి రాకపోయిన లేదా అధికారులు డ్యూటికి ఎగనామం పెట్టేందుకు ప్రయత్నించినా ఏపాటి చిన్న అనుమానం వచ్చినా మా బాస్ తక్షణమే తనిఖీకి వచ్చేస్తారు. ఇప్పటి వరకు అనేక మందిని సున్నితంగా మందలించారు. పాలనాపరమైన అంశాల్లో ఏ పొరపాటు జరిగినా సహించే పరిస్దితిలో ఉండరు. ఏక్షణాన ఆఫీసులోకి వచ్చి తనిఖీ చేస్తారో ఎవ్వరికి తెలియదు.అలా ఉంటేనే ప్రభుత్వ కార్యాకలాపాలు పాలనాపరమైన అంశాలు ఒక దిక్సూచిలా ముందుకు వెళ్లాయి. యజమాని సక్రమంగా ఉంటేనే ఆ కుటుంబం మనుగడ భవిష్యత్ తరాలకు ఒక మార్గాన్ని చూపిస్తాయి.అదే తరహాలో జిల్లా కలెక్టర్ తనదైన శైలిలో యంత్రాంగాన్ని గాడిలో వెళ్తున్నారు.మాట వినని వారికి తనదైన శైలిలో మందలిస్తూ, పని బాగా చేసిన వారిని అనుమానిస్తూ మరింత ప్రోత్సహిస్తూ ముందుకు వెళ్లన్నారు.ఇటువంటి సన్నివేశాలు రోజు నేను చూస్తున్నప్పుడు నాకు చాలా సంతోషంగా అనిపిస్తుంది.

**కొందరు నన్ను పట్టించుకోవడం లేదు:-**

కొందరు అధికారులు క్యాంపుల పేరుతో దుమ్మా కొడుతున్నారు. ఆఫీసుకు వచ్చినట్లే వచ్చి ఫైళ్లపై సంతకాలు పెట్టి క్షణాల్లో అక్కడి నుండి బయటపడే ప్రయత్నం చేస్తున్నారు.మరికొందరు డబ్బులు కక్కుర్తి కోసం గుట్టు చప్పుడుగా కాంట్రాక్టర్లతోనూ, ఫైళ్ల కోసం వచ్చే వారితోనూ భేరానికి దిగుతున్నారు.మరికొందరు ఉన్నతాధికారులు తమ క్రిందిస్థాయి సిబ్బంది చేత లావాదేవిలు నడిపిస్తున్నారు.బాస్‌కు తెలియకుండా అతితెలివిగా కొందరు ప్రపోజల్స్ పెడుతున్నారు. చేతివాటం ప్రదర్శించి నిత్యం అదే అలవాటుగా మారిన కొందరు అధికారులు, నేరుగా బాస్‌కే ప్రపోజల్స్ పంపిస్తున్నారు. రోజుల తరబడి కొన్ని ఫైళ్లు మూలన పడి ఉన్నాయి.ఆ ఫైళ్ల కోసం బాస్ కార్యాలయం చుట్టూ కొందరు చక్కర్లు కొడుతున్నారు.ఇవి నాకు తెలియవని అనుకుంటున్నారు.ఎవరు ఏమి చేసేది ఎవరు దేని కోసం పాకులాడేది నాకు అన్ని తెలుసు.నా మనుషులో ఏదైతే అనుకుంటున్నానో ఆ ఫైళ్లనే బాస్ పక్కన పడేస్తున్నారు. అధికారుల ఆటలు గతంలో మాదిరగా ఇక్కడ సాగడం లేదు. అందుకే కొందరు గిట్టనివారు లోలోన మదనపడుతున్నారు. వారి ఆటలను బాస్ ఓ కంట కనిపెడుతూనే ఉన్నారు.

**- ఇప్పుడిప్పుడే ఈ ప్రాంతం సిటీ వాతావరణంగా తలపిస్తోంది-**

పాత కలెక్టరేట్ జన సమూహాం ప్రాంతంలో ఉండేది.అక్కడ నుంచి వి.వెంకటాయపాలెం గ్రామ సమీపంలో సువిశాలమైన ప్రాంగణంలో నూతన కలెక్టరేట్‌ను నిర్మించారు.చుట్టూ ప్రక్కల నివాస స్థలాలు అంతగా లేకపోవడం,సిటీకి కాస్త దూరంగా ఉండటంతో తొలుత అందరూ కాస్త ఇబ్బంది పడుతూనే వస్తున్నారు. ఇక్కడ ఆఫీసు కట్టడం వల్ల ఏమి ప్రయోజనం ప్రజలను ఇబ్బంది పెట్టడం తప్ప,కాంట్రాక్టర్లకు అధికారులకు ప్రజా ప్రతినిధులకు నాలుగు రూపాయలు వస్తాయనే ఆశతో సిటీకి దూరంగా ఆఫీసును నిర్మించారని అందరూ ఆడిపోసు కుంటున్నారు.అన్ని ప్రాంతాలు అభివృద్ధి జరిగినట్లు ఈ ప్రాంతం కూడా అభివృద్ధి జరగాలని ఆకాంక్షతో ఇక్కడ నిర్మించి ఉండవచ్చు. ఇప్పుడిప్పుడే ప్రజలు కూడా కష్టం అనకుండా వస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఈ ప్రాంతంలో జోరుగా సాగుతోంది. పాఠశాలలు,బహుళ అంతస్తులు నివాస గృహాలు, ఒక్కొక్కటిగా వెలుస్తున్నాయి. ఇప్పుడిప్పుడే సిటీ వాతావరణాన్ని తలపిస్తోంది. ఈ ప్రాంతానికి నేను వచ్చాకనే రియల్ వ్యాపారం వెయ్యిరేట్లు పెరిగిపోయింది.



**-వసతులు కల్పిస్తే బాగుటుంది-**

నేను ఉన్న ప్రాంతం ఆహ్లాద కరంగా సుందరనందనంలా చూపరులకు కనిపిస్తున్నారు. త్రాగునీటి సమస్య,ఇక్కడ తీవ్రంగా ఉంది.అనేక బోర్లు వేసినా కూడా నీళ్లు పడలేదు.అరకొరగా వచ్చే బోరు నుంచి మాత్రమే నీళ్లు వస్తున్నాయి.అవి కూడా పూర్తి స్థాయిలో సరిపోవడం లేదు. కొందరు అధికారులు నీటిని వృదాగా వాడుతున్నారు.మిషన్ భగీరథ తరహాలో నీటిని అన్ని కార్యాలయాలకు మళ్లీంచారు. కులాయిలను,అక్కడక్కడ ఫ్రీజ్‌లను ఏర్పాటు చేశారు. త్రాగడానికి నీళ్లు చల్లగా ఉన్నాకూడా మినరల్ వాటర్ మాదిరిగా రుచికరంగా లేవని కొందరు అధికారులు ఆ నీళ్లను త్రాగడం మానేశారు. కొందరు వాటర్ బాటిళ్లలో ఇంటి వద్ద నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నారు. ఎక్కువ మంది అధికారులు కలెక్టరేట్‌లో ఉన్న నీటినే బోజన సమయంలో ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు. బయట నుండి మినరల్ వాటర్‌ను, సముదాయంలోకి అనుమతి లేదు.చుట్టూ ఇంకా సుందరమైన మొక్కలను నాటితే బాగుంటుంది.విశాలమైన సముదాయం ఉన్నప్పటికి ఆస్థాయిలో గ్రీనరి లేదు. ఎండాకాలం సమీపిస్తున్న తరుణంలో మొక్కలు కూడా ఎండిపోతున్నాయి.ఈవిఎం గొడౌన్, పార్కింగ్ స్థలం ప్రాంతాల్లో మంచి పూల మొక్కలు నాటితే చూపరులకు ఆకర్షనీయంగా ఉంటుంది. మా బాస్ అటువంటి పనులు చేపిస్తే బాగుంటుందని అనిపిస్తోంది.

సుదీర్ఘకాలం విధులు నిర్వహిస్తున్న అనేక మంది అధికారులు బదిలీలు అయ్యారు.స్థానికులుగా ఉండి ఏండ్ల తరబడి పాతుకుపోయినా అధికారులను ఇటీవలనే బదిలీలు చేశారు.ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. కానీ కొందరు అధికారులు పట్టుబట్టి ఇక్కడే ఉండటానికి అనేక పైరవీలు చేస్తూనే ఉన్నారు.సమాచార పౌర సంబంధాల కార్యాలయంలో ఓ అధికారి గత 30ఏళ్లుగా ఇక్కడే తిష్టవేసి ఉన్నారు. అటువంటి వారిని బదిలీలు చేయడం ఉత్తమం.చెడ్డపేరు తెచ్చుకోవడం అంతా మంచిది కాదు అనిపిస్తోంది.కాగా ఓ అధికారి ఇటీవలనే వేరే జిల్లాకు బదిలీపై వెళ్లి వెను వెంటనే ప్రభుత్వం మారగానే యూనియన్ నాయకుడిగా చెలామణి అవుతూ తిరిగి అదే గూటికి చేరిపోయారు.పౌర సరఫరాల శాఖలో ఓ క్రిందిస్థాయి అధికారి నిత్యం పాన్‌పరాకులు, గుట్కాలు వేస్తూ ఉమ్మిని వాటర్ బాటిల్లో నింపేస్తున్నారు.ఇది మంచి పద్దతి కాదు.బాస్ దృష్టికి ఇంకా రాలేదు. కొందరు మహిళా అధికారులు రెండవ అంతస్తులో వాకింగ్ మొదలుపెట్టారు.డ్యూటీ చేయాల్సిన వారు డ్యూటికి దుమ్మా కొట్టి సీట్లో ఉండకుండా కార్యాలయం ఆవరణంలో రెండవ అంతస్తు పైబాగాన చక్కర్లు కొడుతున్నారు. చూసే వారికి కాస్త ఇబ్బందిగానే అనిపిస్తోంది.వచ్చే పోయే వాళ్ల ఇటువంటి సన్నివేశాన్ని చూసి మదిలో అసహానానికి గురయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు. ఇంటర్మీడియట్



విద్యాశాఖలో డిఐఈవోకు ఛాంబర్ లేకపోవడం వల్ల ఆయన కుర్చి వెనుక నుంచే రాకపోకలు సాగిస్తున్నారు.ప్రత్యేకమైన ఛాంబర్ అంటూ లేకపోవడం వల్ల కొంత ఇబ్బందిగానే ఉంది. జిల్లా విద్యాశాఖలో ఓ అధికారి మరో అధికారి మధ్య ఛాంబర్ అంశంలో చిన్నపాటి యుద్ధమే జరిగినట్లు తెలుస్తోంది. వ్యవసాయ శాఖలో కాస్త అధికారుల మధ్య సమన్వయలోపం ఉన్నట్లు వినికిడి. జిల్లా పంచాయితి అధికారులను కాస్త గాడిలో పెడితే బాగుంటుందని అనిపిస్తోంది.ఇలా చెప్పు కుంటూ పోతే అనేక సమస్యలు ఉన్నాయి.అన్ని ఇప్పుడు చెప్పుకుంటూ పోతే కాలం సరిపోదు.మరోసారి కలిసికుందాం... మొత్తం మీద సమీకృత కార్యాలయాల సముదాయాల నిర్వహణ పటిష్టంగా కొనసాగుతోంది. చిన్నపాటి లోపాలు మినహా ఇతర జిల్లాలతో పోల్చుకుంటే టాప్‌టెన్‌లో దూసుకు పోతున్నాం.... మా బాస్ అన్ని విభాగాలపై దృష్టి కేంద్రికరించి సమన్వయంతో ముందుకు తీసుకు వెళ్లుతున్నారు. గతంలో అధికారుల మధ్య గొడవలు, గ్రూప్‌లు, పైరవీలు,లంచాలతో చిక్కి సస్పెండ్‌లు,కోర్టు వ్యవహారాలు ఇలా తలకు మించిన భారంగా ఉండేది.ఇక్కడకు వచ్చాక మా బాస్ అందరిని సక్రమ మార్గంలో పెట్టి ఇతర జిల్లాలకు "సరైనోడు" అనిపించుకుంటున్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్

# పెండింగ్ కేసులు సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

- సింగరేణి డైరెక్టర్ (పా, ఆపరేషన్స్) ఎన్‌వీకే శ్రీనివాస్

**కొత్తగూడెం, మార్చి 19 – ప్రభాతవార్త:**
సింగరేణి సంస్థ వ్యాప్తంగా వివిధ విషయాలకు సంబంధించిన కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ (పా, ఆపరేషన్స్) ఎన్‌కేవీ శ్రీనివాస్ అన్నారు. సింగరేణి సంస్థలోని జీఎం (పర్సనల్)లు, అన్ని ఏరియాల పర్సనల్, లా డిపార్ట్‌మెంట్ అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి పలు సూచనలు చేశారు. హెడ్డాఫీస్ నుంచి నిర్వహించిన సమీక్షా సమావేశంలో జీఎంలు బసవయ్య, హనుమంతరావు, కవితా నాయుడు, రాంకుమార్‌లతో కలిసి మాట్లాడారు. కంపెనీ వ్యాప్తంగా వివిధ విషయాలకు సంబంధించిన కేసులు పరిష్కారం త్వరితగతిన చేపట్టాలన్నారు. తదుపరి వివిధ ఏరియాల్లో పెండింగ్ కేసుల వివరాలు పైన ఆరా తీసి వారందరికీ




కూడా సలహాలు, సూచనలు చేశారు. ఈ సమీక్షలో అధికారులు అజయ్‌కుమార్, నారాయణరావు, వైవీఎల్‌వరప్రసాదరావు, డీజీఎం ఐటీ హరిశంకర్, డీజీఎం లా ప్రదీప్, పర్సనల్ మేనేజర్ సీవీఎస్ మూర్తి, రాజ గోపాల్, డీవైపీఎంలు తిరుపతి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా పర్ణశాలలో స్వామి వారి మాస కళ్యాణం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారా మచంద్రస్వామి వారి పునర్వసు కళ్యాణం మంగళవారం వైభవంగా జరిగింది. ప్రతి నెల స్వామి వారి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రం రోజున మాసకళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలోని మండపం వద్ద స్వామి వారికి విశ్వక్సేన, పుణ్యాహవాచనం, యోక్త్రధారణ, రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మాంగళ్యాష్టకాలు, మధు పర్కములు, జిలకర్ర బెల్లం సమర్పణ, మాంగళ్యపూ, మాంగళ్యధారణ, మంత్రపుష్పం, తదితర కళ్యాణ క్రతువులను వేదపండితులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. పర్ణశాలకు వచ్చిన భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు స్వామి కళ్యాణాన్ని తిలకించారు. జై శ్రీరాం, జైజై శ్రీరాం అనే నినాదాలతో కళ్యాణమండపం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ



ముఖ్యఅర్చకుడు కిరణ్‌కుమారాచార్యులు, వెంకటం`మణాచార్యుల, ఆలయ ఇంచార్జ్ ప్రసాద్, సిబ్బంది అనిల్, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్‌కు సత్కారం

**విద్యావిభాగం, మార్చి19, ప్రభాతవార్త:-**
సామాన్య రైతు కుటుంబంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి గ్రానైట్ వ్యాపారంలో రాణించి, రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమల అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించి ఎందరికో సుపరిచితులైన రాయలనాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన శుభ సందర్భంగా న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్.జి.కె.ప్రసాద్, శ్రీమంతా గ్రూప్స్ చైర్మన్ పుసులూరి నరేందర్ వారిని కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కోటేశ్వరరావు, కిషన్‌రావులు పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకుడు మృతి

**కార్పొరేషన్, మార్చి19, ప్రభాతవార్త:-**
నగర పాలక సంస్థ పరిధిలో రామన్నపేట 60వడివిజన్‌కు చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు గుడవర్తి ఎర్రయ్య(76) అనా రోగ్యంతో ఇంటి వద్ద మంగళవారం మృతి చెందారు. విషయం




తెలుసుకున్న జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నర్సింహారావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోజెడ్ల సూర్యం మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పార్టీ ఎదుగదలకు అయన చేసిన సేవలను కొనియాడారు. ఎన్ని ఒడిదుడు కులైనా తట్టుకొని పార్టీకి అండగా ఉన్నారు. ఇటువంటి వ్యక్తి మృతి చెంద డం పార్టీకి తీరని లోటని వారు పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. మృతుడికి భార్య ముగ్గురు కుమారులు ఉండగా వారందరు పార్టీలో క్రియాశీలకంగా కొన సాగు తున్నారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఐ నాయకులు పిట్ల కృష్ణ మూర్తి, నూనె శశిధర్, బోడ వీరన్న, టి.కృష్ణారావు, ఆరెంపుల కొరవి, భూక్య భాగ్య, కాంగ్రెస్ నాయకులు రమేష్ పాల్గొన్నారు.



## చిన్న అరుణాచలక్షేత్రంలో భద్రాద్రి దేవస్థాన ఈవో ప్రత్యేక పూజలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ చిన్న అరుణాచల క్షేత్రాన్ని భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఈవో రమాదేవి మంగళవారం సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన వ్యవస్థాపకుడు శివనాగస్వామి, ఈవో రమాదేవిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ జ్ఞాపికను శివనాగస్వామి ఆమెకు అందజేశారు.

# నగరంలో నలుగురు గంజాయి విక్రేతల పట్టివేత



**క్రైం, ఖమ్మం, మార్చి19, ప్రభాతవార్త:-**
ఖమ్మంనగరంలోని రావర్తినగర్ ఏరియానందు గల రైల్వే అండర్ బ్రిడ్జి క్రింద నలుగురు వ్యక్తులు గంజాయి పోట్లాలతో ఉండగా ఖమ్మం టూ టౌన్ పోలీసులు మంగళవారం ఉదయం 11గంటల ప్రాంతంలో పట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దానవాయిగూడెంకు చెందిన శ్రీలంరవి, పెండ్రావరుణ్, బుర్హాన్‌పురం చెందిన ఇగావే శ్రావణ్, దోతుల సాయిరాఘవేంద్ర మేకలబండ పార్క్, ఖమ్మంనగరానికి చెందిన వారుగా గుర్తించారు. వీరంతా గత కొంతకాలంగా గంజాయికు అలవాటు పడి ఇతరులకు కూడా అమ్మకాలు చేపట్టారు. అందులో భాగంగా శ్రీలం రవి, పెండ్రా వరుణ్ ఇద్దరు కలిసి వారం రోజుల క్రితం భద్రాచలం అవతల సీలేరుకు వెళ్లి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి సుమారు అరకేజీ గంజాయి తీసుకువచ్చి వారి వద్ద మిగిలిన గంజాయిని పోట్లాలుగా కట్టి ఆట్టి గంజాయి పోట్లాలను అమ్మడానికి ప్రయత్నించుచుండగా ఆ నలుగురిని పట్టుకొన్నట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుండి సుమారు 10వేల రూపాయలు నగదు విలువ గల 400 గ్రాముల ఎండు గంజాయిని, 4సెల్‌ఫోన్స్ ను స్వాధీనపర్చుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## కార్పొరేటర్ బుడిగం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

**కార్పొరేషన్, మార్చి19, ప్రభాతవార్త:-**
నగర పాలక సంస్థ పరిధిలోని మామిళ్లగూడెం 45వ డివిజన్ కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్ అనారోగ్యకారణాల వల్ల బిఆర్ఎస్‌పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు తాత మధుకు ఒక ప్రకటనలో ఇచ్చారు. అనారోగ్య దృష్ట్యా పార్టీలో చురుకుగా పాల్గొనలేకపోతున్నానని తనను ఇంతకాలం పార్టీలో చూపిన ప్రేమాభిమానాలు ఆదరించాయన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నా అనారోగ్య కారణాల వల్ల బిఆర్ఎస్‌పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.




**మణుగూరు, మణుగూరు క్రైం, పినపాక, అశ్వాపురం, కరకగూడెం**

## అండగా ఉంటాం

**-లారీ ఓనర్స్ ఐక్యంగా ఉండాలి**

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 19 :



లారీ ఓనర్స్ ఐక్యంగా ఉండాలని అన్ని రకాలుగా అండగా ఉంటామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కలిసిమెలిసి ఉంటేనే అన్ని రకాలుగా లాభం జరుగుతుందని అన్నారు. రాజకీయాలను పక్కనబెట్టి లారీ ఓనర్స్ అందరూ ఏకతాటిపైకి రావాలని సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ, సీపీఐ అండగా ఉంటుందని అన్నారు. కొంత మంది నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం యూనియన్‌లను చీల్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. లారీలు కొనుక్కొని ఏరియాలో బొగ్గు లారీ లోడింగ్ లేక ఫైనాన్స్ కట్టలేక ఓనర్లు ఎన్నో ఇబ్బందుల పడుతున్నారని అన్నారు. లారీ యాజమానుల సమస్యలు సింగరేణిలోని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా లోడింగ్ పెంచేలా చూస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు సరెడ్డిపుల్లారెడ్డి, ఆర్.లక్ష్మీనారాయణ, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామారావు, జి.వెంకటేశ్వర్లు, సురేందర్, ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.5కోట్లు

**-డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 19 :



భారత ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖ కళాశాలల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన పీఎంఉష కార్యక్రమం ద్వారా మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.5 కోట్లు నిధులు మంజూరైనట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్ తెలిపారు. ఆయన మంగళవారం కళాశాలలో జరిగిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నాక్ బి గ్రేడ్ నందు గ్రీన్ ఆడిట్ నందు ఏ ఫస్ గ్రేడ్, ఎన్ఐఆర్ఎఫ్‌లో జాతీయ ర్యాంక్ పొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్ కరీం, అనిల్‌కుమార్, డాక్టర్ రమేష్‌బాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో పోషణ పక్వాడా

పినపాక, మార్చి 19, ప్రభాతవార్త



మండల పరిధిలోని జానంపేట సెక్టార్‌లో గల జానంపేట 3 అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమం అంగన్‌వాడీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ పాల్గొని మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు తీసుకునే పోషకాహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. బాలింతల ఆహారపు అలవాట్ల గురించి వివరించారు. సమావేశం అనంతరం వారిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పద్మ, భద్రమ్మ, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పద్మ, ఆయాలు జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలసంరక్షణపై శ్రద్ధ వహించాలి

**ఎంపిడిఓ రామకృష్ణ**

పినపాక, మార్చి 19, ప్రభాతవార్త



మండల వ్యాప్తంగా నర్సరీల్లో మొక్కల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపిడిఓ రామకృష్ణ పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఈసందర్భంగా ఆయన మంగళవారం దుగినేపల్లి, చెగార్ల జానంపేట గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో నర్సరీల్లో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం తప్పకుండా నీటిని అందించాలన్నారు. మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మొక్కల సంరక్షణతో పాటు గ్రామంలోని తాగునీటిని సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. దుగినేపల్లి, చెగార్ల, జానంపేటలో ప్రాథమిక పాఠశాలను సందర్శించి వంట షెడ్‌ను, పరిసరాలు, తరగతి గదులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వీరభద్ర స్వామి, స్థానిక పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చెక్‌పోస్టుల్లో ముమ్మర తనిఖీలు

పినపాక, మార్చి 19, ప్రభాతవార్త



పార్లమెంటు ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్న నేపథ్యంలో చెక్‌పోస్టుల్లో తనిఖీలను అధికారులు ముమ్మరం చేశారు. మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో విధులు నిర్వహిస్తున్న అధికారులు ప్రతిఒక్క వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేసి అనంతరం అనుమతి ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సిఆర్‌పిఎఫ్ డిఎస్‌పి విశాలి హోళ్లీ స్థానిక సిఐతో కలిసి తనిఖీ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ తనిఖీలు నిర్వహించేపుడు విధిగా వీడియోను తీయాల్సిందిగా సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు, హెడ్ కానిస్టేబుల్ దిలీప్, ఆర్ఐ బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ

భద్రాచలం క్రైమ్,ప్రభాతవార్త:



మంగళవారం స్థానిక అటవీశాఖ కార్యాలయంలో బోయిన రామకృష్ణ సుప్రీరిటెండెంట్‌గా విధులు నిర్వహిస్తు పై శ్రేణి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానికులు సామిల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు టి.దనేశ్వరరావు, ఎం.శ్రీధర్, టింబర్ డిపో ఓనర్స్ బి.సూర్యనారాయణ, ఏ.నరసింహాచారి, ఏ.శివ, ఎన్.అజయ్‌కుమార్‌లు బోయిన రామకృష్ణని పూలామల, శాలువాతో సత్కరించారు. వారు ఇలాంటి పదవులు ఇంకా పొందాలని అటవీశాఖకు మంచి పృప్రఖ్యాతలు తేవాలని కోరారు.

## బార్డర్ చెక్‌పోస్ట్ వద్ద ముమ్మర వాహన తనిఖీలు

కాళేశ్వరం, మార్చి 19, ప్రభాతవార్త




మహాదేవపూర్ మండలం కాళేశ్వరం అంతర్ రాష్ట్ర బార్డర్ చెక్‌పోస్ట్ వద్ద ఎస్సై భవాని సేన్ ఆధ్వర్యంలో ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. రెండు రోజుల క్రితం మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్ నేపథ్యంలోబార్డర్ చెక్ పోస్ట్ వద్ద రెండు రాష్ట్రాల నుండి వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సరియైన పత్రాలు లేని వాహనాలకు జరిమాన విధించారు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అనుమానితులని విచారించి వదిలేశారు. ఈ కార్యక్రమంలో సివిల్, సి ఆర్ పి ఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రశాంతత కోసం సహకరించాలి

**-చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్**

చిట్యాల, మార్చి 19, ప్రభాతవార్త



రానున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరించాలని సీఐ మల్లేష్ యాదవ్ కోరారు. చిట్యాల సర్కిల్ పరిధిలోని చిట్యాల, మొగుల్లపల్లి, టేకుమట్ల మండలాల లోని రౌడీ షీటర్లకు ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ గతంలో తెలిసి తెలియక తప్పులు చేసి ఉండవచ్చని, వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు. ప్రస్తుతం గ్రామాలలో ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. ఎన్నికల నిర్వహణకు ఆటంకాలు కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సదస్సులో చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల ఎస్సైలు షాఖాన్, అశోక్ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఘనంగా సర్వభౌముని సేవ

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త:

పునర్వాసు నక్షత్రం సందర్భంగా భద్రాచలం రామాలయంలో అత్యంత వైభవంగా సర్వభౌముని సేవ నిర్వహించడం జరిగింది. రాముని జన్మ నక్షత్రం అయినందున మంగళవారం ఈ సేవలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేకంగా నిత్య సేవలు, అలంకరాలు ప్రత్యేకంగా జరిగాయి. ములవారులకు పూజాది కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అనేక మంది శ్రీరాముని జన్మనక్షత్రం అయినందున రామ మాలలు ధరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థనంలో ఆలయ ప్రధాన అర్చకులు రామానుజన్ తీరువీధి సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ సమేత శ్రీ సీతారామచంద్ర స్వామివారు శేష వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు.



## అన్ని పార్టీలు ఆదివాసీలను విస్మరించాయి...

# మనం ఐక్యంగా ఉంటేనే జాతీ మనుగడ సాధ్యం : అరుణ్‌కుమార్



*ఇల్లందు,మార్చి, ప్రబాతవార్త19:*

ఎన్నికల సమయంలో ఆదివాసీల ఓట్ల కోసం పోటిపడే రాజకీయ నాయకులు ఆదివాసీ ఓటు బ్యాంకు అధికంగ ఉన్న ఎస్టీ రిజర్వడ్ స్థానాల్లో ఎస్టీఆదివాసీ అభ్యర్థులకు కాకుండా ఎస్టీలు కానీ లంబాడీలకు కేటాయించటం ఆదివాసీలను విస్మరించటమేనని ఆదివాసీ పోరాట హక్కుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు,మహబుబాద్ పార్లమెంట్‌కు పోటీ చేసే అభ్యర్థి డాక్టర్ మైపత్తు అరుణ్ కుమార్ ఆరోపించారు.మంగళవారం కరెంటాఫీసు ఏరియాలో అ సంఘం భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కోటేశ్వరరావు అధ్యక్షత నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ, జాతీయ, ప్రాంతీయ పార్టీలు ఆదివాసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నరే తప్ప వారి రాజకీయంగ ఎదుగేందుకు సహకరించటం లేదన్నారు. ఆదిలాబాద్ నుంచి మొదలకోనిమహబుబాద్ పార్లమెంట్ వరకు ఉన్న ఎస్టీ రిజర్వడ్ పార్లమెంట్ స్థానాల్లో ఒక్క ఆదివాసీ అభ్యర్థికై ఏ పార్టీ అయిన సీటు కేటాయించా అన్నారు.దీన్నిఆదివాసీ సోదరులు గుర్తించాల్సి న అవసరం ఉందన్నారు.మహబుబాద్ పార్లమెంట్ పరిదిలో గెలుపొందిన అభ్యర్థలందరు ఆదివాసీ అభ్యర్థులైనప్పడు ఇక్కడ పార్లమెంట్ అభ్యర్థి కుడా ఆదివాసీ అభ్యర్థికి కేటాయిస్తే గెలుపు సునాయసం కావటంలో పాటు ఈప్రాంత అధివాసీల అభివృద్ధికి పునాది వేసినట్లుఉండేద న్నారు.దీన్ని విస్మరించిన పార్టీలు ఎస్టీలుకానీ లంబాడీలకు సీట్లు కేటాయించి ఆదివాసీల ఉనికే లేకుండా చేయాలని చూస్తున్నయని దీన్ని ఆదివాసీ మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు,యువత,ఆదివాసీ దోరలు,కుటుంబ సభ్యులు ఆలోచించి మన జాతీని మనం కాపాడుకునేందుకు ఐక్యంగ పోరాటం చేయాల్సి నఅవసరం ఉందన్నారు. మహబుబాద్ పార్లమెంట్ పరిధిలో కేవలం ఆదివాసీ ఓట్లు 4.5లక్షకు పైగా ఉన్నాయని మన ఓట్లు మనం వేసుకున్న గెలుపు తధ్యమన్నారు.

గత పార్లమెంట్ ఎన్నికల్లో నేను మన ఆదివాసీ బిడ్డగ పోటీ చేస్తే 57వేల ఓట్లతో మూడో స్థానంలో ఉన్ననన్నారు.ఈ సారి ఇదే ఓట్లుర్లు ఒక్కోక్కరు నాలుగు నుంచిఐదు ఓట్లు వేయించిన గెలుపు మనదే అన్నారు.అ దిశగ ఆలోచించాల న్నారు. ఈ సమావేశంలో శ్రీనివాస్‌రావు, రాంమూర్తి,సతీష్,రాంప్రసాద్,రాంబాబు,మల్లయ య,శ్రీను, పాండు తదితరులు పాల్గొన్నారు.


# అంతర్‌రాష్ట్ర సరిహద్దులో పోలీస్ చెక్ పోస్టులు ఏర్పాటు

## ఇరు రాష్ట్రాల పోలీసుల సహకారంతో పని చేద్దాం ఏసిపి రఘు

*సత్తుపల్లి, మార్చి 19, ప్రభాతవార్త:*

దేశ వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ రాజీవ్‌కుమార్ ఎన్నికల షెడ్యూల్డ్ ప్రకటించడంతో






పోలీస్‌శాఖ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అంతర్‌రాష్ట్ర పోలీస్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిఘా ముమ్మరం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో అన్ని వర్గాలకు చెందిన ప్రజల సహాయ, సహకారాలతో నిర్వహించడం జరిగింది. అదే తరహాలో మే 13న కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన ఎన్నికల షెడ్యూల్డ్ ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు మరియు లోక్ సభ మరియు తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించడంతో సత్తుపల్లి నియోజకవర్గం ఆంధ్రా బోర్డర్‌లో సరిహద్దులు ఉండటం మూలంగా ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు గానీ, మరే ఇతరత్రా అనుమానిత వ్యక్తులు కానీ సరిహద్దులు దాటి ఇటు నుండి అటెల్లడం, అటు నుండి ఇటు రావడం, వాహనాల్లో ఏ విధమైన వస్తువులు అనుమతులు లేకుండా తీసుకురావడం వంటి విషయాల్లో నిఘాను పటిష్టం చేయడానికి గాను ఏలూరు,

ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల స్థాయి డిఎస్పీలు మరియు సిఐల సరిహద్దుల అధికారుల సమీక్షా సమావేశాన్ని ఏలూరు జిల్లా చింతలపూడిలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో కల్లూరు ఏసీపీ అనిశెట్టి రఘు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ షెడ్యూల్డ్ ప్రకటిచడం మూలంగా దేశంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున సరిహద్దులో ఉబయ రాష్ట్రాలకు చెందినటువంటి పోలీసులు సహాయ, సహకారాలతో నిఘా ముమ్మరం చేసుకొని మే 13న జరగబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఇరు రాష్ట్రాల పోలీసుల సహాయ, సహకారాలతో నిర్వహించుకుందామని కల్లూరు ఏసిపి రఘు తోటి పోలీస్ అధికారులకు సూచించారు. సరిహద్దులో అనుమతులు లేకుండా వాహనాల ద్వారా ఏ విధమైన వస్తువులు కానీ, నగదు, మధ్యం, తదితర మారకద్రవ్యాలను రవాణా చేస్తున్నట్లు తెలిసినట్లయితే అట్టి వాటిని అదుపులోకి తీసుకొని సీజ్ చేసి కేసులు నమోదు పోలీసులకు సూచించారు. ఈ సమావేశంలో

ఎన్నికల దృష్ట్యా వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఓటర్లను ప్రలోబ పెట్టేందుకు నగదు కానీ, మద్యం కానీ ఎర చూపితే అట్టి వారిఐ కఠిన తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతుల లేకుండా అక్రమంగా ఆంధ్రా నుండి తెలంగాణ వైపుగా, ఇటు తెలంగాణ నుండి ఆంధ్రా వైపుకు తీసుకెళ్లడం వంటి చర్యలకు పాల్పడితే అట్టి వావాహనాలను పట్టుకొని సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని తెలిపార. ఎంతటి వారైన ఎన్నికల కమిషన్ నిబంధలు పాటించాలని, నిబంధనలు వ్యతిరేకిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని ఏసిపి రఘు తోటి అధికారులకు సూచించారు. ఈ సమావేశానికి కొత్తగూడెం జిల్లా పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, పోలవరం, నూజివీడు డిఎస్పీలు మరియు సత్తుపల్లి పట్టణ మరియు టౌన్ సీఐలు టి. కిరణ్, వెంకటేశం, అంతరాష్ట్ర సీఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార సంఘం విధులపై అవగాహన

*గరిడేపల్లి, మార్చి19 ప్రభాతవార్త*

నూతనంగా ఎన్నికైన సహకార సంఘం ఛైర్మన్‌లకు హైదరాబాద్‌లో ఒకరోజు శిక్షణ అందించారని సహకార సంఘం ఛైర్మన్ సత్యనారాయణ తెలిపారు. సహకార సంఘం నిర్వహించాల్సి న విధులు, రైతులకు అందించాల్సి న ధీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలపై, సంఘం ద్వారా రైతులకు అందించే అన్ని విషయాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు







## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు గడువు పెంపు : జీఎం

*ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రబాతవార్త19:*



సింగరేణి ఏరియ పరిధిలోని నిరుద్యోగ యువతకు పలు రంగాల్లో ఉచితంగ ఇచ్చే శిక్షణకు సంబందించి ధరఖాస్తు చేసుకునే గడవును పెంచినట్లుజీఎం జాన్ ఆనంద్ తెలిపారు.38 రకాల వృత్తి పరమైన కోర్సులకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ప్రధానంగకాస్మోటాలజీ,టూవీలర్ రిపేర్,ఆర్క్ అండ్ గ్యాస్ వెల్డింగ్,కంప్యూటర్ డీటీపీ, డ్రోన్,సోలార్,సెల్ రిపేరింగ్ తదితర కోర్సులో ఉచితంగ శిక్షణ ఇవ్వన్నుట్లు తెలిపారు.కాస్మోటాలజీకి ఏలాంటటి విద్యా అర్హత లేదన్నారు.మిగిలిన కోర్సులకు డిగ్రీ,డిప్లమా, పదోవ తరగతి పాస్ అయి ఉండాలన్నారు.అర్హులైన వారుధరకాస్తు చేసుకునే గడువును ఈ నెల 30వరకు పెంచినట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### జేవీఆర్ పీవోను సన్మానించి ఏఐటియుసి నాయకులు



*సత్తుపల్లి, మార్చి 19, ప్రభాతవార్త:*

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు గని ప్రాజెక్టు అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రహల్లాద్‌ను సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు మంగళవారం శాలువాలతో మంగళవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, సత్తుపల్లి ఇంచార్జి వీరస్వామి, సత్తుపల్లి ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, జేవీఆర్ అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి కాగితం వెంకటేశ్వర్లు, బరిగల శేఖర్, బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ భరణి, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సూర్య ప్రకాశరావు,బాధ్యులు వీరస్వామి, ఘటయ్య, రాజేశ్వరరావు, ఏఐటియుసి బ్రాంచ్ నాయకులు, జేవీఆర్ ఏఐటియుసి ఫిట్ కమిటీ నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

### ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



*సత్తుపల్లి,మార్చి 19, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణంలోని గుడిపాడు రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామివారి దేవాలయంలో ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ మంగళవారం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెలే రాఘమయిని ఆలయ కమిటీ బాధ్యులు సాధరంగా ఆహ్వానించి స న్మానించారు. అనంతరం ఆమె మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించగా, భక్తులు పెద్ద ఎత్తున హాజరై అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు నాగళ్ల ప్రసాద్, చల్లగుళ్ల నర్సింహారవు, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నకేశ్వరరావు, టెక్స్‌మో రెడ్డి, వైస్ చైర్ పర్సన్ తోట స సజలారాణి, కౌన్సిలర్‌లు మందపాటి పద్మజ్యోతి, దూదిపాల రాంబాబు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్ద్యం!!-దుర్గంధం వెదజల్లుతున్న రోడ్డు

**అస్తవ్యస్థంగా డ్రైనేజీలు**

**డంపింగ్‌యార్డులను తలపిస్తున్న రోడ్డు**

**నిద్రావస్థలో అధికార యంత్రాంగం.?**

*దమ్మపేట, మార్చి 19 (ప్రభాతవార్త):*

మండల కేంద్రం దమ్మపేటలో పారిశుద్ధ్యం లోపించింది. పట్టించుకునే అధికారులు లేక, ప్రజా ప్రతినిధులు లేక దమ్మపేట పంచాయతీ అద్వానంగా తయారైంది. దీంతో



అంటువ్యాధులకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతుండగా ప్రజల ఆరోగ్యం ప్రశ్నార్థకంగా తయారైంది. ప్రధాన రహదారులు, వీదులలో, ఖాళీ స్థలాల్లో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయింది. డ్రైనేజీలు నిండుకొని ఎక్కడ మురికి నీరు అక్కడే నిల్వ ఉండిపోతున్నాయి. దీంతో దుర్గంధం వెదజల్లుతున్నాయి. ఇదిలా ఉండగా ఇటీవల కాలంలో కొన్ని వీధులలో సిసి



రోడ్డు వేయడం జరిగింది. అయితే వాటికి అనుసంధానంగా డ్రైనేజీలు నిర్మించక పోవడంతో మురికి నీరు కొన్ని ప్రాంతాల్లో ఎటూ వెళ్ళలేక నిలిచిపోతుంది. దీంతో పలు ప్రాంతాలు మురికి కూపాలను తలపిస్తున్నాయి. దమ్మపేట పంచాయతీలో మొత్తం 14 వార్డులు ఉండగా ఎక్కడా పారిశుద్ధ్య పనులు పూర్తి స్థాయిలో జరగడం లేదని తీవ్రంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతోపాటు కొన్ని వీధుల్లో వీధి దీపాలు సైతం వెలగడం లేదు. ఈ క్రమంలో వృద్ధులు అనేక ఇబ్బందులు పడుతుండగా వీరితో పాటు పరీక్షా కాలం కావడంతో ప్రైవేట్‌లకు వెళ్ళి తిరిగి చిమ్మ చీకటిలో గృహాలకు చేరుకునే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చీకట్లో ఏ విషపురుగులతో ఏ ఇబ్బంది వస్తుందో అర్థం కాని పరిస్థితి. అంతే కాకుండా వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాల్సిన దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. అంతే కాకుండా పంచాయతీలో పలుచోట్ల వాల్స్ లీక్‌లు కావడం వాటిల్లో మురికి నీరు చేరుతుండటంతో కలుషితమైన ఆనీటిని త్రాగుతున్న ప్రజల ఆరోగ్యం ప్రశ్నార్థకంగా తయారైంది. ఒక్క పక్క చెత్త కుప్పల దుర్గంధం మరో పక్క నీటి కలుషితంతో పంచాయతీ ప్రజలు అనేక మంది రోగాల బారిన పడుతూ ఆసుపత్రి పాలౌతున్నారు. పంచాయతీ పరిస్థితి అధ్వానంగా తయారైనప్పటికి సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై పంచాయతీ ప్రజలు



బహిరంగంగానే తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదీ కాక పంచాయతీ పరిస్థితిపై శ్రద్ధ చూపని అధికారులు నీటి పన్నులు, ఇంటి పన్నులు, ఇతర పన్నులు మాత్రం వసూలు చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు శ్రద్ధ చూపక పోవడంతో ఈ పరిస్థితి నెలకొందనేది ప్రధాన ఆరోపణ. ఇప్పటికైనా పంచాయతీ పారిశుద్ధ్యంపై దృష్టి సారించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# ఆలయానికి భద్రత కరువు

**-దేవాలయ భద్రతకై ఏర్పర్చిన సీసీకెమెరా కట్‌చేయడం వెనుక ఆంతర్యం ఏంటి.?**

**-సీసీ కెమెరా వైర్లను కట్‌చేయించిన ఆలయ ఈవో**

**- కావాలని చేశారా? ఎవరైనా తొలగించమంటే తొలగించారా.?**

*వరంగల్ కలెక్టరేట్, మార్చి 19 (ప్రభాతవార్త :*

నగరంలోని శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయానికి భద్రత కరువైపోయింది. దొంగల దోపిడీల భారీనుంచి కాపాడుకోవడం కోసం భద్రతకై సీసీకెమెరాలను ఏర్పాటు చేసుకుంటారు. ఒక సీసీ కెమెరా వంద కన్నులతో సమానం అంటారు. దేవాలయానికి ఏర్పర్చిన దేవాలయానికి రక్షణగా పెట్టిన సీసీకెమెరాల వైర్లను దేవాలయానికి సంబంధించిన అధికారులు తొలగించడంపై ఆంతర్యం ఏమిటీ..? ఎందుకు ఆలయ ఈవో అలా చేశారు. తన అక్రమాలు బయటపడు తాయని లేక అడ్డు ఉన్నాయని ఇలా కట్ చేయ డానికి కారణాలేంటీ..? ఈసీసీ కెమెరా వైర్లు కట్‌చేసిన ఘటన వరంగల్ మట్టెవాడలోని శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం వద్ద చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే దేవాలయానికి పక్కనే ఉన్న స్థానికుడు ప్రవీణ్‌సింగ్ అను వ్యక్తి తన గృహ భద్రతకై సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆ సీసీ కెమెరా ఏర్పాటు ప్రక్రియలో భాగంగా దేవాలయానికి ఎలాంటి భద్రత లేదని గమనించి తాను ఏర్పాటు చేసిన సీసీకెమెరాలలో ఒకటి దేవాలయానికి భద్రతగా ఏర్పరిచాడు. ఈ సీసీ



కెమెరాలు ఏర్పాటు చేసి దాదాపు నాలుగుసంవత్సరాలు కావస్తున్నా ఎలాంటి ఘటనలు జరగకుండా కాపాడుతూ వచ్చాయి. అనుకోకుండా సీసీకెమెరాలు పనిచేయకపో వడంతో ప్రవీణ్‌సింగ్ కెమెరాలను పరిశీలించగా కెమెరాకు వెళ్లే విద్యుత్ వైరు కట్ కావడంతో సీసీకెమెరా పనిచేయకపోవడం విడ్డూరంగా మారింది. ఇదేమిటని ఆలయ సిబ్బంది అందులో ఉన్న పూజారిని ప్రశ్నించగా మాకేం తెలియదని, మా అబ్బాయి అధికారులు ఆలయ ఈవో కట్ చేయించారని సమాధానం ఇచ్చారు. ఈసందర్భంగా



ప్రవీణ్ సింగ్ విలేకరులతో మాట్లాడుతూ వరంగల్ మట్టెవాడలోని శ్రీ భోగేశ్వరంస్వామి దేవాలయంలో గత నాలుగేళ్లుగా స్థానికంగా ఉన్నటువంటి ప్రవీణ్‌సింగ్ అనే అతను తన నివాసానికి ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను దేవాలయానికి కూడా రక్షణ కావాలని దేవాలయ అధికారులతో చర్చించి దేవాలయం ఎదురుగా సీసీకెమెరా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో దేవాలయానికి కనీసం తలుపులు కూడా సరిగా లేవని, తన గృహానికి భద్రత ఏర్పాటు చేసుకున్న క్రమంలో ఆలయానికి కూడా భక్తితో తన వంతుగా అదేక్రమంలో సీసీకెమెరా ఏర్పాటు చేశానని తెలిపారు. ఇన్ని సంవత్సరాలు ఎలాంటి అడ్డంకులు చెప్పలేదని, ఆలయానికి మంచి పని చేశావని అభినందించారన్నారు. కానీ దేవాలయానికి సంబంధించి అధికారులు సోమవారం సాయంత్రం సీసీకెమెరాల వైర్లను కత్తిరించి వేశారు. ఎందుకు కత్తిరించాల్సి వచ్చిందన్నారు. వారు అక్రమంగా సంపాదించుకుంటున్నారని నేనేమైనా వారిపై అధికారులకు చెప్పానా అని ప్రశ్నించారు. సీసీకెమెరాలు ఒకదానిని దేవాలయంవైపు తిప్పడం జరిగిందని దానికి సంబంధించిన విద్యుత్‌ను దేవాలయం నుంచి వాడుకోవడం జరిగిందని కానీ ఇప్పుడు ఎవరికి చెప్పకుండా కొంతమంది సీసీకెమెరాలు తొలగించాలని చెప్పడంతో దేవాలయ శాఖ వారు సీసీకెమెరా వైర్లను కత్తిరించడంపై ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. నాకు తెలిపితే నేనే తీసేసుకుంటా కదా అన్నారు. అసలు ఎందుకు తొలగించాల్సి వచినచందని, ఎవరు అభ్యంతరం తెలిపారని ఆయన అధికారులను ఎదుట ప్రశ్నించారు.

**-ఆలయానికి ఎలాంటి భద్రత లేకపోవడంతో భద్రత కల్పించాడు..: (ఆలయ పూజారి)**

గతంలో ఈ ఆలయానికి ఎలాంటి రక్షణ లేని సమయంలో ఆ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. దానికి తలుపులు కూడా సరిగా ఉండే పరిస్థితి లేదు. ఆసమయంలో ఏర్పాటు చేశారు. సీసీకెమెరాల ద్వారా మాకు ఎంతో మేలుజరిగింది. కానీ ఇప్పుడు ఎందుకు తొలగించాల్సి వచ్చిందో అర్థం కావడం లేదు.

**- ఆలయ ఈవో తొలగించాలని ఆదేశించగా తొలగించాం..:**

మాపై అధికారులు ఈవో వచ్చి తొలగించాలని చెప్పగా తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. ఏదేమైనప్పటికీ రక్షణగాఉన్న టువంటి దేవాలయానికి చుట్టుపక్కల ఉన్నవారు తొలగించాలని చెప్పడంతో పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## 23 నుండి ఏకుల పోతమ్మ తల్లి జాతర

*దమ్మపేట,ఏజెన్సీ,మార్చి,19,*

మండలంలోని మొద్దులగూడెం గ్రామ శివారు నందు వెంచేసియున్నా శ్రీశ్రీశ్రీ ఏకుల పోతమ్మతల్లి జాతరను శనివారం 23 తేది నుడి 3 రోజులపాటు నిర్వహించనున్నాట్టు ఆలయ కమిటి వారు పేర్కోన్నారు. 23 తేది అమ్మావారికి ప్రత్యేకపూజలు, ఉదయం; 7 గంటలకు గ్రామ పర్యటన 11; గంటలకు కలశస్థాపన,అఖండ ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహి స్తూన్నాట్టు తెలిపారు. 24, తేదిన సామూహిక కుంకుమార్చన,25,తేదిన సహస్త్రనామాలతో కుంకుమర్చన,అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించనున్నాట్లు తెలిపారు. ఈ కార్యక్రమని కి అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గోనవలసిందిగా కోరారు.

## వ్యవసాయ విద్యార్థుల క్షేత్ర సందర్శన



*అశ్వారావుపేట రూరల్, మార్చి 19 (ప్రభాతవార్త):*

అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలకు చెందిన ద్వితియ సంవత్సర విద్యార్థులు మంగళవారం క్షేత్ర సందర్శన చేశారు. ఈ క్షేత్ర సందర్శనలో భాగంగా సత్తుపల్లి మండలంలోని సత్యనారాయణ గ్రామంలో ఎస్‌కెఎస్‌బి నర్సరీని సందర్శించారు. ఈ క్రమంలో మొక్కలు పెంచే విధానాలు, వివిధ హైబ్రిడ్‌ల గురించి తెలుసుకున్నారు. ప్రధానంగా ఈ నర్సరీలో వక 2 మొక్కలను సాగు చేస్తున్నారు. వక్కతో పాటు అరటి, జాజిపత్రి, కాశ్మీర్ ఆపిల్, మాంగోస్టిన్, యాలికులు మొదలగు వివిధ మొక్కలను సాగు చేసి అమ్ముతున్నారు. ఉద్యాన పంటలలోని లోతు పాట్లను, లాబాలను, సాగు విధానాలను, యాజమాన్య పద్ధతులను నర్సరీ యజమాని బాలాజీ విద్యార్థులకు వివరించారు. విద్యార్థులతో పాటు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్, ఉద్యానవన సహాయ అచార్యులు డాక్టర్ నీలిమ ఈ క్షేత్ర సందర్శనను సమన్వయ పరిచారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠినచర్యలు

## - సిఐ చరమందరాజు

*గరిడేపల్లి, మార్చి 19 ప్రభాతవార్త*

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని ఎవరైన ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హుజుర్‌నగర్ సిఐ చరమందరాజు తెలిపారు. మంగళవారం గరిడేపల్లి పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులు పరిశీలించారు. అనంతరం ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు హుజుర్‌నగర్ సర్కిల్ పరిధిలో ఒకటి రాష్ట్ర సరిహద్దు, ఒకటి జిల్లా సరిహద్దు ఉన్నదని తెలిపారు. మఠంపల్లి మండలంలోని మట్టపల్లి వద్ద రాష్ట్ర సరిహద్దు, నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి వద్ద జిల్లా సరిహద్దు ఉన్నట్లు తెలిపారు. మట్టపల్లి సరిహద్దు వద్ద 11 మందితో పోలీస్,రెవిన్యూ, ఎక్సైజ్, పంచాయతీరాజ్, ఐటి తదితర శాఖల అధికారులతో చెక్‌పోస్టును పకడ్బందిగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సర్కిల్ పరిధిలో ఉన్న గరిడేపల్లి,నేరేడుచర్ల,హుజుర్‌నగర్, మఠంపల్లి, మేళ్లచెర్వు,చింతలపాలెం,పాలకీడు మండలాల పరిధిలోని స్టేషన్‌లలో పూర్తిస్థాయిలో సిబ్బంది లేనప్పటికి పూర్తిస్థాయిలో విధులు నిర్వహించేవిధంగా సిబ్బంది పనిచేస్తున్నట్లు తెలిపారు. సర్కిల్ పరిధిలో అక్రమ రవాణాలపై ప్రత్యేక నిఘా పెట్టామని, తద్వారా క్రైం రేటు తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండ రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రధానంగా పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాను నియంత్రించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. దీంతో పాటు గంజాయి అక్రమ రవాణపై ఫోకస్ పెట్టినట్లు తెలిపారు. అనంతరం రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ఐ ఈట సైదులు, స్టేషన్ రైటర్ లింగయ్య పాల్గొన్నారు.

# అవినీతి వలసనేతలకు కాంగ్రెస్లో నో ఎంట్రీ

*కారేపల్లి, మార్చి 19,, ప్రభాతవార్త :*

వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ లో చేరి నిజాయితీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ఆహ్వానిస్తుందని అవినీతివలస నేతలకు కాంగ్రెస్ పార్టీలో ప్రవేశం లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్ ముఖ్యనేతలు అన్నారు మండల కేంద్రమైన కారేపల్లి లో గల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్ అధ్యక్షతన మండల ముఖ్య కాంగ్రెస్ నేతల సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నేతలు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో విధేయులుగా పని చేస్తూ పార్టీ జెండాను భుజాన వేసుకొని పనిచేస్తున్న నేతల సలహాలు సూచనలు పరిగణనలోకి తీసుకొని వివిధ పార్టీల నాయకుల చేరికలకు అవకాశం కల్పించాలన్నారు కాంగ్రెస్ పార్టీలో చేరికల గురించి జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ అవినీతికి పాల్పడిన నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశం లేదని మరియు అలాంటి తప్పుడు పని కాంగ్రెస్ పార్టీ చేయ్యదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి రహిత




సమాజాన్ని కోరుతోందని, అందేకే ఏ కళంకం లేని వ్యక్తులను పార్టీలోకి ఆహ్వానించడం జరుగుతుందన్నారు, ఎమ్మెల్యే ఎన్నికలకు ముందు కొన్ని సంవత్సరాలుగా పార్టీ విధేయులుగా ఉండి, కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి సహకరించిన నామకుల సలహాలు, సూచనలు స్వీకరిస్తూ ఐక్యతతో పనిచేసే వాళ్ళకి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు గేట్లు తెరిచి ఉంచుతుందన్నారు ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ లోనికి వచ్చే వ్యక్తులు మండల కాంగ్రెస్ ముక్యనేతల సలహాలు పరిగణలోకి తీసుకొని పార్టీలోకి ఆహ్వానిస్తే బాగుంటుందని తెలిపారు వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ఇటీవల పలు సందర్భాలలో మాట్లాడుతూ ఆయా మండలాల స్థానిక అభిప్రాయాలకు అనుగుణంగా చేరికలు ఉంటాయని పేర్కొన్న విషయం విదితమే, కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజులలో అమలులోకి తెచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించి, అర్హులకు ఎవరికైనా గ్రామాలలో వర్తించకుంటే ఆయా గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎంపీడీవో కార్యాలయానికి లబ్ధిదారులను తీసుకొని వచ్చి ఆ పథకాలు వర్తింపజేసేలా పాటు పడాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అద్యక్షుడు గోపాల్ నాయక్ , మైనారిటీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అద్యక్షుడు మేదరి వీర ప్రతాప్ టోని, సొసైటీ డైరక్టర్ హీరాలాల్, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతి రావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు వినోద్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు హర్ష నాయక్, మైనారిటీ సెల్ జిల్లా నాయకులు షబ్బీర్, మైనారిటీ సెల్ నియోజకవర్గ నాయకులు షేరు సీనియర్ నాయకులు సురేందర్ మణియార్, మల్లెల నాగేశ్వరావు, సముద్రాల వీరన్న షర్టు వీరభద్రమ్, పాటీ నర్సయ్య, బోడా సేట్రం, చాంద్ పాషా, హచు, ఈరు, బావ్ సింగ్ ,వినోద్ హెమ్లు నాయక్, మల్లేష్ యాదవ్, తోగరా శ్రీను, గమిడి నరసింహా రావు, శ్యామ్, కళ్యాణ్, సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సెంటర్ వద్ద లీక్ అవుతున్న భగీరథ నీరు

### వృధాగా పోతున్న త్రాగునీరు

*కారేపల్లి,మార్చి 19, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన కారేపల్లి ప్రధాన రహదారి మార్గంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిసి రహదారి మార్గం తోపాటు స్వల్ప దూరంలో మిషన్ భగీరథ నీరు లీకేజీ కారణంగా వృధాగా నీరు డ్రైనేజీలో లో కలుస్తున్న తీరు వివరాలు ఇలా ఉన్నాయి ఒకవైపు వేసవి తీవ్రత నెలకొన్న క్రమంలో కారేపల్లి పంచాయతీలో కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా జరగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కాగా త్రాగు నీటి కోసం ప్రభుత్వం అందజేస్తున్న మిషన్ భగీరథ పైపులైను ప్రధాన రహదారి మార్గంలో సీసీ రోడ్డు



కింద ఉండటంతో పైపు లీకేజీ వచ్చి రహదారిపైకి నీరు రావటమే కాకుండా సరఫరా అవుతున్ నీరు కలుషితం అవుతుంది గతంలో ఈ ప్రాంతంలోనే చాలా నెలలుగా నీరు వృధాగా పోతున్న క్రమంలో ఇటీవల మరమ్మత్తులు చేశారు స్వల్ప వ్యవధిలోని భగీరథ పైపులైను లీక్ కావడం ప్రజలకు ఇద్దందికరంగా మారింది, మిషన్



భగీరథ ఏఈ నరేందర్ వివరణ అడగ్గా రహదారి మార్గంపై పైపులైన్ మరమ్మతులు చేపడతామని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సొసైటీ డైరెక్టర్లు

*కామేపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:*



కామేపల్లి సొసైటీకి చెందిన ఇరువురు డైరెక్టర్లు బీఆర్ఎస్ పార్టీ నుంచి మంగళవారం కాంగ్రెస్ పార్టీ లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో చేరారు.10వ,వార్డుకు చెందిన పింగళి నాగభూషణం, 12వ,వార్డుకు చెందిన భట్టు పెంట్యాలు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం ఆధ్వర్యంలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ లో కష్టపడే కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పింజరమడుగు డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి మండల నూతన బీజేపీ అధ్యక్షుని సన్మానించిన నాయకులు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండలం బీజేపీ నూతన అధ్యక్షుడు బానోత శత్రు నాయక్ను తుర్కపల్లి మండల నాయకులు మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ పడాల శ్రీనివాస్, జక్కుల వెంకటేష్ యాదవ్, కానుగంటి భాస్కర్ యాదవ్, బూత్ అధ్యక్షుడు తాటికొండ నరసింహులు, నరేందర్ నాయక్, రాము నాయక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నేత గుండా బిక్షమా రెడ్డి వర్ధంతి

*కామేపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్



నాయకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు గుండా బిక్షమారెడ్డి 36వ,వర్ధంతి సందర్భంగా మంగళవారం సిపిఎం పార్టీ జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ కేఎల్ నరసింహారావు, ఏలూరు లక్ష్మీనారాయణ, మంచికంటి కమ్యూనిస్టు పార్టీ నాయకుల సహచరులుగా పని చేసినటువంటి గొప్ప నాయకుడని అన్నారు.ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాణానికి ఎనలేని విధంగా కృషి చేశారని అన్నారు.ఎమర్జెన్సీ కాలంలో మద్దులపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులను ఆశ్రయించి ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాన్ని కాపాడినటువంటి దాంట్లో ఎనలేని కృషి చేశారని అన్నారు.గ్రామ అభివృద్ధి కోసం ఈ ప్రాంత నీటి వనరుల సమస్యల కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు.సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి అడపఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.ఈ వర్ధంతి కార్యక్రమంలో మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి,నాయకులు కుందూరు వెంకటరెడ్డి, అనంతుల రాజశేఖర్, దుగ్గి అనంత రాములు, కోటేరు నర్సిరెడ్డి, అడప రామనాథం, సకినాల శ్రీనివాస్ , సత్తి మల్లయ్య, అనంతుల రమేష్, మేడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### స్వామివారి కల్యాణ ఏర్పాట్లు పరిశీలన



*కారేపలి, మార్చి 19, ప్రభాతవార్త :*

కారేపల్లి మండల కేంద్రంలోని సంత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కి పద్మావతి దేవికి కి మార్చి 24న కళ్యాణం జరగనున్న సందర్భంగా దేవాలయం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను మంగళవారం దేవాలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హోలీ సందర్భంగా సంత దేవాలయంలో పద్మావతి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు కళ్యాణ ఏర్పాట్లలో భాగంగా ఆలయాన్ని తీర్చిదిద్దుతున్నామని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు చేపట్టామన్నారు ఈ నెల 24న శ్రీ వెంకటేశ్వర స్వామికి పద్మావతి దేవికి జరిగే కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై, వారి కరుణాకటాక్ష వీక్షణాలకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



*కారేపల్లి,మార్చి 19,, ప్రభాతవార్త :*

పోలంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తేజావత్ రవికుమార్ (35) ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో గతవారం మరణించినారు, సమాచారం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ బాధిత కుటుంబ ఆర్థిక స్థితిగతులను తెలుసుకుని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ రామ్మూర్తి ద్వారా వారి కుటుంబానికి ఒక క్వింటా బియ్యముతో పాటు టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షులు పగడాల ముంజుల మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ, అందజేశారు ఈ కార్యక్రమంలో పోలంపల్లి మాజీ సర్పంచ్ ధరావత్ బద్రు నాయక్ మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జి కళ్యాణ్ బీ బద్రు రాందాస్ లక్ష్మణ్ జి నవీన్ రాంజీ గోపాల్ వినోద్, వినాయక్, లక్ష్మణ్, నాయక్, ధోని, రామ్ సింగ్, ఠాకూర్, వీరన్న, మృతుని కుటుంబ సభ్యులు తేజావత్ లాల్ సింగ్, దళ్ సింగ్, ధనరాజ్, భాను, జ్యోతి, కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

### భూసార పరీక్షలు తప్పనిసరి

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

చోల్లేరు గ్రామంలో 10 రైతు ఉత్పత్తిదారుల సంఘాల్లోని 500 మంది రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులు, భూసార పరీక్షల ఆవశ్యకత, భూసార సంరక్షణ, రైతు ఉత్పత్తిదారుల సంఘాలను మార్కెట్లో అనుసంధానం వంటి అనేక అంశాల్లో శిక్షన ఇవ్వడం జరిగింది. రైతు మహిళలకు భూసార పరీక్షలు చేయు విధానాన్ని యంత్రం ద్వారా వివరించారు. ప్రొఫెసర్ మధుబాబు, సంఘాల బలోపేతం, వ్యవసాయ మెలుకువలు, పెట్టుబడి తగ్గించి అధికా లాభాలు రావడానికి కావలసిన యాజమాన్య పద్ధతులు వివరించారు. కేవలం 40 నిమిషాల సమయంలోనే ప్రధాన పోషకాలతో పాటు 11 సూక్ష్మ ధాతుకుల లభ్యతను పరీక్షించే భూసార యంత్రాన్ని నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి వినయ్ కుమార్ ఆవిష్కరించి ఆజీవా ఎఫ్పిఓకు అందజేశారు. వరీ రకాలు, పంటల అధిక దిగుబడికి మెళుకువలు మొదలైన అంశాలను వివరించారు.

# కల్వరి కొండకు లిటిల్ ఫ్లవర్ చర్చి సంఘ క్రైస్తవులు

కల్లూరు, మార్చి 19, ప్రభాతవార్త

లిటిల్ ఫ్లవర్ చర్చి సంఘ క్రైస్తవులు కల్లూరులో కలవరి గిరి కొండకు మంగళవారం పాదయాత్ర గా బయలుదేరారు. ఉపవాస దీక్షల్లో భాగంగా కల్లూరు లిటిల్ ఫ్లవర్ చర్చి సంఘ క్రైస్తవులు మంగళవారం చర్చి ఫాదర్ సురేష్



జోష్, ఫాదర్ ఆనంద్, ఫాదర్ విజయ్ ఆధ్వర్యంలో కల్లూరు నుండి పుల్లయ్య బంజర్, లోకవరం గ్రామాల మీదుగా కల్లూరు గుట్టలపై



వెలిసిన శిలువ మ్రాను వద్దకు పాదయాత్రగా వెళ్లి కొండపై ఉపవాస ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పాల్గొని సంఘ క్రైస్తవులు అందరూ భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపై వెలిసిన శిలువ మ్రాను వద్ద ప్రతి ఒక్కరు మోకరిల్లి ప్రార్థన నిర్వహించి కొవ్వొత్తులు వెలిగించి పూజలు చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వారి కుటుంబ సభ్యుల సమస్యలను ఆ శిలువ మ్రాను ముందు ప్రార్థన నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మట్టా రాగమయి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉస్మాన్, బాగం ప్రభాకర్, నాగపతి, నగేష్, ఏనుగు సత్యంబాబు, పసుమర్తి చందర్‌రావు, కాంతారావు, శివ నాయక్,



యనమల రాము, దామాల రాజు, శ్రీనాథ్‌రెడ్డి, పసుపులేటి శ్రీనివాసరావు, పందు, రాములు, ఏలూరు లాలయ్య,నరసింహారావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మట్టా రాగమయి పరామర్శ

కల్లూరు, మార్చి 19, ప్రభాతవార్త

సోమవారం గుండెపోటుతో మృతిచెందిన కల్లూరు పట్టణ పరిధిలోని చంద్రుపట్ల రోడ్‌లో నివాసముంటున్న నీలం సుమంత్ నాయుడు కుటుంబాన్ని మంగళవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పరామర్శించారు. ఈ సందర్భంగా సుమంత్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్. వెంకట్రావు, పసుమర్తి చందర్‌రావు, ఏనుగు సత్యంబాబు, సురేష్, యాకుబ్ వలి, బొప్పన



శ్రీనాథ్, బాగం ప్రభాకర్, నగేష్, యాస శ్రీకాంత్, పసుపులేటి శ్రీనివాసరావు, పందు రాములు, ఉస్మాన్, తురాబలితో పాటు కల్లూరు మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**గోపికి నివాళులర్పించిన ఎమ్మెల్యే...**

ఇటీవల మృతిచెందిన కల్లూరు శ్రీరాంపురం



గ్రామానికి చెందిన మారబోయిన గోపి కుటుంబాన్ని ఎమ్మెల్యే రాగమయి పరామర్శించారు. ఈ సందర్భంగా గోపి చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించారు.

## ప్రమాద భరితంగా మారిన తమ్మిలేరు వంతెన
## వంతెన పై నుండి పడిన డిసిఎం ... తప్పిన పెను ప్రమాదం

సత్తుపల్లి, మార్చి 19, ప్రభాతవార్త:



సత్తుపల్లి పట్టణ సమీప జేవీఆర్ పార్కు వద్ద ఉన్న తమ్మిలేరు వంతెన ప్రమాద భరితంగా నెలకొందని, వాహన దారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వంతెన దాదాపు నాలుగు దశాబ్దాల నాడు నిర్మించిన పురాతనమైనది కావడంతో మధ్య మధ్యలో వంతెన దెబ్బతింది. ఖమ్మం టూ వైజాగ్ వైపు వె ళ్లే రాష్ట్ర రహదారి కావడం మూలంగా ఈ వంతెనపై నిత్యం బస్సులు, లారీలు, ద్విచక్ర వాహనాలు, వందలాది వాహనాల రాకపోకలు కొనసాగుతుంటాయి. వంతెన వెడల్పు కూడా లేకుండా ఇరుగ్గా ఉండటం మూలంగా పగలు, రాత్రి సమయాల్లో ఎప్పుడైనా ప్రమాదాలు జరుగుతాయేమోననే భయంతో వాహనదారులు నిత్యం ఆందోళన చెందుతున్నారు. ఈ వంతెనపై గతంలో చిన్న చిన్న ప్రమాదాలు జరుగ్గా, ప్రాణ హాని వంటి సంఘటనలు జరిగిన దాఖలాల్లేవు. ఈ ఇరుకు వంతెనపై గతంలో పలు మార్లు రాజకీయ పార్టీల వారు వాహన యజమానులు సైతం సబంధిత ఆర్ అండ్ బి శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదని ఆశాఖ తీరుపై ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ఓటర్ లీస్టు జాబితా అందుకున్న కాపా



తల్లాడ, మార్చి 19, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్‌ను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ మంగళవారం ఖమ్మంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తల్లాడ మండలానికి సంబంధించిన ఓటరు లీస్ట్ జాబితాను వారి చేతుల మీదుగా మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు కాపా సుధాకర్ అందుకున్నారు.

## పట్టుకున్న ఇసుక వేలం



తల్లాడ, మార్చి 19, ప్రభాతవార్త

ఇటీవల తల్లాడ పోలీస్‌లు పట్టుకున్న ఇసుకను గిర్దావర్ ఎం. భాస్కర్ ఆధ్వర్యంలో వేలం వేశారు. నలుగురు వేలంలో పాల్గొని రూ. 10 వేలు డిపాజిట్ చెల్లించగా వేలాన్ని డి. వీరారెడ్డి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు నల్గొండ శ్రీను, షేక్ జాని తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## ప్రశాంతంగా పది పరీక్షలు



వేంసూరు, మార్చి 19, ప్రభాతవార్త:

ఈనెల 18 నుండి ప్రారంభమైన పది పరీక్షలు వేంసూరు మండల వ్యాప్తంగా వేంసూరు, అడసర్ల పాడులలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. మండల వ్యాప్తంగా ఉన్నటువంటి పాఠశాలల్లో మొత్తం 406 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. మండల వ్యాప్తంగా బాలురు 233, బాలికలు 173 మంది పరీక్షలకు నూరుశాతం హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంత వాతవరణలో పరీక్షలు రాసేందుకు పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులు త్రాగునీరు, నిరంతర విద్యుత్, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు సమయ పాలన పాటించి పరీక్షలకు హాజరు కావాలని, ప్రణాళికా ప్రకారం చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.రెండు పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు, పోలీస్ సిబ్బందితో పకడ్బంధీ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా మాస్ కాపియింగ్ చేయడానికి ప్రయత్నిస్తే డిబార్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 18న ప్రారంభమైన పరీక్షలు 30వ తేదీ వరకు ముగుస్తాయని ఆయన తెలిపారు.

## భగత్‌సింగ్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

తల్లాడ, మార్చి 19, ప్రభాతవార్త



భగత్‌సింగ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి సత్తెనపల్లి నరేష్ అన్నారు. మార్చి 23న భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా భగత్‌సింగ్ వారోత్సవాలు నిర్వహించాలని మంగళవారం నిర్వహించిన తల్లాడ మండల డివైఎఫ్ఐ మండల కమిటీ సమావేశంలో భగత్‌సింగ్ చిత్రపటానికి జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన వీరుడు భగత్‌సింగ్ అని గుర్తు చేశారు. ఆయన ఆశయ స్ఫూర్తి డివైఎఫ్ఐ ముందుకు తీసుకెళుతూ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు లక్ష్మీనారాయణ, విక్రమ్, అన్వేష్, కిషోర్, సుధాకర్, భాస్కర్, సైదారావు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

కల్లూరు, మార్చి 19, ప్రభాతవార్త

మండల పరిధిలోని రఘునాథగూడెం గ్రామ పంచాయితీ పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణానికి మంగళవారం కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపనలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పల్లెలు అభివృద్ధి చెందాలనే ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కృషితో గ్రామపంచాయితీకి రూ. 6 లక్షల నిధులు మంజూరు కాగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కుక్క రాణా, కర్నాటి రామకృష్ణారెడ్డి, కర్నాటి వెంకటరెడ్డి, కుక్క సాంబయ్య, పాశం నాగేశ్వరరావు, పడిగల రమేష్, శీలం నర్సి రెడ్డి, శీలం హుస్సేన్, శీలం వెంకటరెడ్డి, ముళ్ళపాటి శ్రీను, బండి సూర్యనారాయణ, పరిశ వెంకటి, కుక్క కృష్ణ, శీలం చిన్న కృష్ణారెడ్డి, కుక్క శ్రీనివాసరావు, కుక్క లాలు తదితరులు పాల్గొన్నారు.

## పండితాపురంలో వైభవంగా స్వామి కళ్యాణ మహోత్సవం



*కామేపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పండితాపురంలో శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం,జాతర వైభవంగా మంగళవారంప్రారంభమైంది. దేవాలయంలో తోరణాలంకరణ స్వామి వారికి విశేష అలంకరణ చేసి ఉదయం 8 గంటలకు స్వామివారిని జయ జయ ద్వానాల మధ్య వేద పండితుల మంత్రోచ్ఛారణల తో పెండ్లి కుమారుని చేయు కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు బోడేపూడి విఠల్ రావు కు కొమ్మినేపల్లి, కొండాయిగూడెం, పండితాపురం భక్త బృందం ఘన స్వాగతం పలికారు.వారికి వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య ఆశీరవ్వచనం పలికారు.కాకతీయుల కాలం నాటి అతి పురాతనమైన ఈ దేవాలయంకు ఎంతో విశిష్టత ఉన్నదని,ఈ దేవాలయాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్నదని,ఈ విషయంను ప్రభుత్వం దృష్టిలో పెడతామని వారు పేర్కొన్నారు.జాతరను రాంరెడ్డి గోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇక్కడ నాలుగు రోజులపాటు గ్రామీణ క్రీడలైన ఎడ్ల పందెలు, కబడ్డి పోటీలు లాంటివి పెద్ద ఎత్తున జరిగేవని అలాంటి కార్యక్రమాలను తిరిగి చేపట్టే విధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, మేకల మల్లికార్జునరావు, బానోత్ నరసింహా నాయక్, మేకపోతుల మహేష్,ఎల్హెచ్పిఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్ర బాబు, చాకలి రాములు, నాగండ్ల జగ్గయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షు లు పాడిబండ్ల ప్రసాద్, దొడ్ల వేణు, తోటకూరి భద్రయ్య, అంబడి పూడి వెంకటయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బండి ఉపేందర్, బండి లక్ష్మీ నర్సు ,బండి ఎల్లయ్య,బండి వీరబాబు,తురక బిక్షం,దేరంగుల తిరప య్య,బొమ్మగాని పిచ్చయ్య,కొమ్మినేని శ్రీనివాసరావు, మొగిలి శ్రీను, బానోత్ వీరనాగులు, బత్తుల వీరబాబు, జలగం శ్రీను,తొండల ముత్తయ్య, జన్నా రపు లింగయ్య, చల్ల మల్లయ్య, చల్ల వెంకన్న,బొగ్గారపు రామచం ద్రయ్య, గుంటుపల్లి వెంకట్రావు, తిరుమలు కొండ బాబు, బద్దల శేఖర్, పల్లె ఉపేందర్, అంబడిపూడి రంగయ్య, బానోత్ నాగేంద్రబాబు, దొడ్డ శ్రీను,కొమ్మినేపల్లి,కొండాయిగూడెం,పండితాపురం భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను తక్షణమే మంజూరు చేయాలి

*కామేపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:*



ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగ్లో ఉన్న జిపిఎఫ్, టీఎస్ జిఎల్ఐ, మెడికల్ రీయంబర్స్మెంట్, సరెండర్ టీవ్, తదితర బిల్లులను వెంటనే మంజూరు చేయాలని పిఆర్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, పి.రాములు ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం జరిగిన సంఘ మండల కార్యవర్గ అత్యవసర సమావేశంలో మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను , పిఆర్సి బకాయిలను వెంటనే విడు దల చేయాలని అన్నారు. ఆగిపోయిన ఉపాధ్యాయుల పదోన్నతులు, బది లీలను రాబోయే వేసవిలో చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో సంఘ నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు, కె.వెంకటరమణ, మురళీధర్రెడ్డి, నాగిరెడ్డి, జై జైబా, డి.మాలిక, కే.నాగలక్ష్మి, బి.జయ,కుసమకుమారి పాల్గొన్నారు.

## ఎస్సై తోట నాగరాజును సన్మానించిన వర్తక సంఘం ప్రతినిధులు



*నేలకొండపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి ఎస్సైగా తోట నాగరాజు బాధ్యతలు తీసుకున్న తర్వాత మంగళవారం స్దానిక పోలీసు స్టేషన్ నందు పట్టణ వర్తక సంఘం ప్రతినిధులు శాలువా కప్పి ఘనంగా సన్మాని ంచారు. ఎస్సై తోట నాగరాజుకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పట్టణ వర్తక సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, ప్రతినిధులు దోసపాటి చంద్రశేఖర్, మాటూరి సుబ్రమణ్యం, యర్ర నాగేశ్వరరావు, దోసపాటి అచ్చుతరామయ్య, దోసపాటి నాగేశ్వరరావు, గెల్లా రామమోహన్రావు, చిన్ని నాగభద్రయ్య, మందడపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో మున్నూరుకాపులకు అన్యాయం

*నేలకొండపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:*



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నామినేటెడ్ పదవుల కేటాయింపులలో మున్నూరుకాపులకు అనా ్యయం చేసారని మున్నూరుకాపు సంఘం పాలేరు నియోజకవర్గం అధ్యక్షుడు మారిశెట్టి వెంకటేశ్వరరావు తీవ్రంగా ధ్వజమెత్తారు. మంగళవారం నేలకొండపల్లిలో విలేకరులతో మారిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 24శాతం జనాభా కలిగిన మున్నూరుకాపు కులస్తులు ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో అత్యధికంగా కాంగ్రేస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించారని ఆయన చెప్పారు. అయినా, మున్నూరుకాపులకు కార్పోరేషన్ పదవుల్లో సరియైన ప్రాతినిధ్యం కల్పించక పోవడం బాధాకరమని ఆయన చెప్పారు. రాభోయే పార్లమెంట్ ఎన్నికలలో మున్నూరుకాపుల ఓట్లు కాంగ్రేస్ పార్టీకి ట్రాన్స్ ఫర్ కావాలంటే మున్నూరు కాపులకు నామినేటెడ్ పదవులలో అధిక ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమా ండ్ చేసారు.

## రాయల నియామకం పట్ల కాంగ్రేస్, యూత్ కాంగ్రేస్ నేతల హర్షం



*నేలకొండపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:*

రాష్ట్ర గిడ్డంగుల సంస్ద చైర్మన్గా టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావును రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం నియామకం చేయడం పట్ల పట్ల పలువురు కాంగ్రేస్, యువజన కాంగ్రేస్ నాయకులు హర్ష ం వ్యక్తం చేసారు. ఈ మేరకు మంగళవారం ఖమ్మం నగరంలో రాయల నాగేశ్వరరావును కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, యువజన కాంగ్రేస్ నాయకుడు యడవల్లి నాగరాజు తదితరులు కల్సి శాలువా కప్పి పూలబొకేను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## ఎన్నికల నిభందనలను తప్పక పాటించాలి



*నేలకొండపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:*

కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను, నిభందనలను తప్పక పాటించాలని నేలకొండపల్లి ఎస్సై తోట నాగరాజు వెల్లడించారు. లోక్సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో మంగళవారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్ నందు ఎన్నికల నియమావళి విషయమై స్దానిక వ్యాపారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి ఎస్సై తోట నాగరాజు మాట్లాడుతూ వ్యాపారులు నగదు వెంట తీసుకెళ్ళేటప్పుడు తప్పనిసరిగా రసీదు వెంట తీసుకు వెళ్ళాలని ఆయన చెప్పారు. ఆన్లైన్ లావాదేవీలు, సైబర్ నేరాల పై ఆయన అవగాహన కల్పించారు. పరిమితికి మించి నగదు తీసుకు వెళితే సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. వ్యాపారులకు పలు సూచనలు ఆయన చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పట్టణ వర్తక సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, వ్యాపారులు దోసపాటి చంద్రశేఖర్, మాటూరి సుబ్రమణ్యం, యర్ర నాగేశ్వరరావు, దోసపాటి అచ్చుతరామయ్య, దోసపాటి నాగేశ్వరరావు, గెల్లా రామమోహన్రావు, చిన్ని నాగభద్రయ్య, మందడపు వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు



*నేలకొండపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:*

ఎన్నికల కోడ్ నేపథ్యంలో నేలకొండపల్లి నందు మంగళవారం ప్రధాన రహదారి పై పోలీసులు వాహనాలను తనిఖీ నిర్వహించారు. పాలేరు ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు వేణుమనోహర్, సురేందరరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేసారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా నగదు తరలింపులను నివారించేందుకు తనిఖీలు చేపట్టినట్లు వారు చెప్పారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్పోస్టులు ఏర్పాటు చేసినట్లు వారు చెప్పారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## పది పరీక్షలకు 11893 మంది విద్యార్థులు హాజరు

*ప్రభాతవార్త, సూర్యాపేట :*

జిల్లాలో మంగళవారం నిర్వహించిన 10వ తరగతి హిందీ పరీక్షకు జిల్లాలో 11893 మంది విద్యార్థులు హాజరయ్యినట్లు జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ తెలిపారు. 11,933 మంది విద్యార్థులకుగాను 11,893 మంది విద్యార్థులు హాజరయ్యినట్లు 40 మంది విద్యార్థులు గైర్హాజం య్యారనితెలిపారు. జిల్లాలో 67 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష సజావుగా జరిగిందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, 34 పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేసినట్లు పేర్కొన్నారు. మండలంలో 5 పరీక్ష కేంద్రాలను డీఈవో అశోక్ తనిఖీ చేశారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఏ చిన్న తప్పిదానికీ తావివ్వకుండా చూడాలి

**ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలి**

**పోలీస్ అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**



**ఖమ్మం, మార్చి19, ప్రభాతవార్త:**

ఎన్నికల నిర్వహణలో ఏ దశలోనూ లోపాలు లేకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సమర్ధవంతంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు.మంగళవారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌తో కలిసి ఏఆర్ఒ,డిఎస్పీ,ఏసిపి,నోడల్ అధికారులతో లోక్‌సభ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎన్నికల విధులు చాలా కీలకమైనవి.ఎక్కడా ఏ చిన్న తప్పిదానికి తావివ్వకుండా వందశాతం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.శనివారం ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ మేరకు ఏప్రిల్ 18 నుండి 25వరకు నామినేషన్ల, స్వీకరణ, ఏప్రిల్ 26న స్క్రూటిని, ఏప్రిల్ 29 వరకు అభ్యర్థులు ఉపసంహరణ ఉండగా మే13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ ఉంటుందని ఆయన అనా న్నరు. ఫ్లయింగ్ స్కాడ్ బృందాలకు వాహనాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నిఘా బృందాలు తమకు కేటాయించిన ప్రదేశాల్లో విధుల నిర్వహణ చేయాలన్నారు.అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా కేటాయించిన బృందాలు ఏప ప్రదేశాల్లో ఏర్పాటు చేసిందని అడిగి తెలుసుకున్నారు. ఏఆర్ఓలు నిఘా బృందాల పర్యవేక్షణ చేయాలన్నారు. క్రిటికల్,వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం లోపల సిసి కెమెరాల ఏర్పాటు వందశాతం చేయాలని,పోలీసులు నివేదిక మేరకు పోలింగ్ కేంద్రాల వెలుపల సిసి కెమెరాల ఏర్పాటు చేయాలన్నారు.ఏఆర్ఓలు పోలీస్ అధికారులు తమ పరిధిలోని ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి మౌళిక సదుపాయాల పరంగా,భద్రతా పరంగా చేపట్టాల్సిన చర్యల గురించి కార్యచరణ చేయాలన్నారు. సువిధ సింగిల్ విండో ద్వారా అనుమతులు జారి చేయాలని, నిర్ణీత కాలవ్యవధిలోగా అనుమతులు జారీ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి , రిసెప్షన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చూసుకోవాలన్నారు. ఎన్నికల పరిశీలకుల సందర్శన లోగా కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సివిజిల్‌పై యువతకు సమావేశాలు నిర్వహించి సివిజిల్ పై అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఒక సెక్టార్‌లో గరిష్టంగా 12పోలింగ్ కేంద్రాలుండే విధంగా మరో 10 అదనపు సెక్టార్లు ఏర్పాటు చేశామన్నారు.ఒక పోలింగ్ కేంద్రం ఒకటి కంటే ఎక్కువ సెక్టార్లలో ఉండకుండా చూడాలన్నారు.85 సంవత్సరాలు పైబడిన వారికి దివ్యాంగులకు హోంఓటింగ్ నిమిత్తం ఫారం-12డిలను ఇంటింటికి అందజేయాలన్నారు.ఈ సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ మాట్లాడుతూ స్వేచ్ఛ,న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.అక్రమ నగదు, లిక్కర్, ప్రలోబాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు.జిల్లాలో 12ఎఫ్ఎస్టి, 15ఎస్ఎస్టి, 2ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ చెక్‌పోస్టులు, 10ఇంటర్ స్టేట్ చెక్‌పోస్టులు, 8ఇంటర్ డిస్ట్రిక్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు, 24గంటల నిఘా ఉంచినట్లు తెలిపారు.సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.ప్రజలతో మర్యాదగా మెదగాలన్నారు. అనుమానిత రవాణాపట్ల చర్యలు తీసుకోవాలన్నారు. ప్రచార సామాగ్రిపై ప్రచురణ కర్తపేరు, వివరాలు లేకుంటే సీజ్ చేయాలన్నారు. సీజర్‌కు 102కూడా ఉపయోగించాలన్నారు.సీజర్ సమయంలో అన్ని నియమ నిబంధనలను పాటించాలన్నారు. క్రిటికల్,వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు మార్గదర్శకాల మేరకు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్‌నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శసురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్‌సింగ్, యువరాజ్ శిక్షణా ఐపిఎస్ పి.మౌనిక,అదనపు డిసిపి ప్రసాదరావు, భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎస్డీసి ఎం.రాజేశ్వరి, ఖమ్మం, కల్లూరు, కొత్తగూడెం ఆర్డీవోలు గణేష్, శ్రీనివాస్, మధు, డిసిఓ మురళీధర్‌రావు, ఐటి అధికారి సాయికుమార్, జిల్లా శిక్షణ నోడల్ అధికారి కె.శ్రీరామ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బాబూ.. రారా..!

**- నాకు తోడుగా ఉండరా..**

**- కన్నతల్లిని పట్టించుకోని కొడుకు...**

**- అనారోగ్యంలో తనయుడి సాయం కోసం ఎదురుచూపు**

**- నా అనే వాళ్లు లేక అవస్థలు పడుతున్న వృద్ధురాలు**

**- అండగా నిలిచిన లక్ష్మీదేవిపల్లి రెవెన్యూ సిబ్బంది**

**లక్ష్మీదేవిపల్లి, మార్చి 19 – ప్రభాతవార్త:**

“నవమాసాలు మోసి కనీ పెంచిన తల్లి ఇప్పుడు కష్టాల్లో ఉంది... పిండంగా కడుపులో పడిన క్షణం నుంచి ఏదైనా తింటే వేడి చేస్తుందేమో... ఎక్కువగా తినేస్తే పిండానికి ఏమైనా అయిపోతుందేమో... సమయానుకూలంగా మందులు వేసుకోకపోతే నా బిడ్డకు ఏదైనా ఆపద వస్తుందేమో... అనుకుంటుంది తల్లి... కనపడని ప్రతిరూపంపై తొమ్మిది నెలలు ఎంతో అపురూపంలో తన కడుపులో మోస్తూ ఎంత బాధ అయినా, భారమైనా సరే ఓర్చుకుంటుంది... స్పీడ్‌గా నడవ వద్దు.. ఎక్కువ సేపు కూర్చోవద్దు.. ఎక్కువ తినొద్దు.. ఎక్కువగా దేని గురించైనా ఆలోచించవద్దు.. అని అటు వైద్యులు, ఇటు కుటుంబీకులు చెప్పే మాటలను పాటిస్తూ తన కడుపులో ఉన్న బిడ్డ భూమిమీదకు వచ్చేంత వరకు ఎంతో ఓపికతో ఉంటుంది... తొమ్మిది నెలలు నిండిన తర్వాత... ఆడవారికి మరో జన్మ అంటే ఏమిటో ఆ పురిటి నొప్పులు తెలుపుతాయని అందరూ అంటుంటారు కదా... అయినా సరే ఎంత నొప్పి అయినా.. ఎంత బాధ అయినా సరే భరిస్తుంది... నిర్మల్ డెలివరీ అయ్యే సూచనలు లేకపోతో తన కడుపును కత్తితో కోసినా కానీ తట్టుకొని తన బిడ్డను ఈ భూమిమీదకు తెస్తుంది తల్లి... బిడ్డ ఆకలిని తెలుసుకొని తన చనుబాలను అందించి తన రక్తాన్ని పాలుగా చేసి బిడ్డకు జీవం పోస్తుంది... బిడ్డకు ఏడాది నిండి పాలు విడిచేంత వరకు పత్యం అంటూ ఏం తినాలని పించినా నోరు కట్టుకొని బిడ్డకోసం అన్నింటిని వదులుకుంటుంది... తన బిడ్డే సర్వస్వంగా జీవిస్తుంది అమ్మ... అలాంటి అమ్మ తనకు వృద్దాప్యంలో తోడుంటాడులే అనుకున్న కొడుకే ఇప్పుడు చూడకపోతే ఆ తల్లి పడే మనోవేధన వర్ణణాతీతం...





“ నీకు డబ్బులు పంపిస్తాను.. ఎవరైనా అక్కడ కేర్ టేకర్స్ ఉంటే చూసుకో అమ్మా.. అని చెప్పిన కొడుకు మాటలను విన్న ఆ తల్లి గుండెకోత ఆ దేవుడికే తెలియాలి. ఎందుకంటే తనకు ఎన్ని పనులు ఉన్నా కానీ అన్నింటిని మానుకొని బిడ్డ ఆలనా పాలనా చూసుకుంటుంది తల్లి. అదే తల్లి చిన్నతనంలో ఆ బిడ్డను విడిచిపెడితే తన పరిస్థితి ఏంటని ఒక్కసారి ఆలోచించుకుంటే వృద్దాప్యం లో ఉండే తల్లులను ఇలా నిర్దాక్షిణ్యంగా వదిలేయరు.. ఆరోగ్యంగా.. మంచిగా ఉన్నప్పుడు ఎవరిసాయం ఆశించని వారు తమకు ఏదైనా అనారోగ్య సమస్య వస్తే మాత్రం తోడు కోసం చూస్తుంటారు.. అలాంటిదే ఈ తల్లి కూడా అనారోగ్యంతో బాధపడుతూ మరోకరి సాయం లేకపోతే స్థిరంగా నిలబడలేని ఆమె కొడుకును చూసుకొమ్మని అడిగితే... నేను డబ్బులు ఇచ్చేస్తా.. నువ్వే ఉండు అని చెప్పడంతో ఆ తల్లి దిగాలు చెందుతోంది...” ఈ సంఘటనపై బాధిత తల్లి ‘ప్రభాతవార్త’తో తన గోడును వెల్లబోసుకుంది...

లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ కార్యాలయం పై పోర్షన్‌లో ఏ. రత్నం అనే మహిళ నివాసం ఉంటున్నారు. తన కుమారుడు విజయవాడలో మైక్రోకంప్యూటర్స్‌లో పనిచేస్తున్నాడు. తన కొడుకు ఉండేది సిటీకి చాలా దూర ప్రాంతం. అయితే అక్కడ ఉండలాంటే ఏదైనా మెడికల్ ఎమర్జెన్సీ అయితే విజయవాడ, లేదా నూజివీడు వెళ్లాల్సి వస్తుంది. తన కాలువపై చిన్న మైనర్ కురుపు అయింది. అయితే కొత్తగూడెంలోని ప్రైవేట్ వైద్యులందరినీ సంప్రదించాను. అప్పుడు డాక్టర్ నాగరాజు సూచనల మేరకు భద్రాచలం వెళ్లాను. అక్కడి వైద్యులు ఆపరేషన్ చేయాలని అన్నారు. ఆపరేషన్‌కు రూ.20 వేలు అవుతుందని చెప్తే అడ్మిట్ అయి చేరాను. మా ఫ్యామిలీ ఫ్రెండ్స్ సాయంతో సర్జరీ అయింది. ఆ తర్వాత డ్రెస్సింగ్ చేయించుకొని ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చాను. తర్వాత నుంచి నా కాలు ఇలా అయింది. నా పరిస్థితి బాగా లేదని, నాకు సహాయంగా ఉండమని నా కొడుకుకు ఫోన్ చేస్తే డబ్బులు పంపిస్తాను... నేను రాలేను... అని చెప్పాడు. నేను ఒక్కదాన్నే ఇక్కడ ఉంటాను. మా అబ్బాయి విజయవాడలో ఉంటాడు. మైక్రో కంప్యూటర్స్‌లో పనిచేస్తు న్నాడు. వాడికి చిన్న పిల్లలు ఉన్నా రు. వీలు చూసుకొని వస్తానని అంటున్నాడు కానీ రాలేకపో తున్నాడు. కేర్ టేకర్‌గా కూడా ఎవరు దొరకడం లేదు. రెండు రోజుల క్రితం బాత్‌రూంకి వెళ్లి వచ్చిన తర్వాత గడప దాటుతుంటే అకస్మాత్తుగా కిందపడి పోయాను. నా తలకు గాయం అయింది. చేతికి కూడా దెబ్బ తగిలింది. వెంటనే నా కొడుక్కి, తెలిసిన వారికి ఫోన్ చేశాను. వారు చెప్పడం వల్ల తెలిసిన వైద్యులు వచ్చి నాకు ఫస్ట్ ఎయిడ్ చేశారు. ఇప్పుడు కొంచం బాగానే ఉంది. నా లైఫ్‌లో ఎన్నో బాధలు అనుభవించాను కానీ ఇలాంటి బాధను నేనెప్పుడు అనుభవించలేదు. ఎన్నో కష్టాలు పడ్డాను కానీ ఇంత బాధ ఎప్పుడూ పడలేదు. నా కొడుకు వచ్చి చూసుకుంటే బాగుంటుంది.

**– ఆమె కొడుక్కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చాం : తహసీల్దార్ వాయిస్**

మా ఆఫీస్‌పైన డయాబెటిక్ పేషెంట్ అయిన రత్నమ్మ ఉంటారు. ఆమెకు ఒక్కడే కొడుకు విజయవాడలో ఉంటాడు. కాలు మొత్తం పాడైపోయింది. నేనే స్వయంగా సదరు వ్యక్తికి ఫోన్ చేస్తే నిన్న వస్తానని చెప్పాడు. నీకు కుదరకపోతే ఎవరినైనా సహాయకులుగా పంపమని అడిగాము. అయితే నువ్వు పట్టించుకోకపోతే నేను యాక్షన్ తీసుకుంటాను, మెయింటినెన్స్‌పై ఎటాచ్ చేస్తాను అన్నాను. మీపై యాక్షన్ ఉంటుందని అన్నాము. ఆమె బయటికి వెళ్లాలంటే కూడా ఇబ్బందులు పడుతున్నారు. రెవెన్యూ సిబ్బంది ఆమె కష్టాన్ని చూడలేక సాయం చేస్తున్నారు.



## మనోహరంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేద మంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసి ంది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## కోల్ ఇండియా పోటీల్లో విజయపతాకం ఎగురవేయాలి

**-మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం వి.కృష్ణయ్య**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 19 :**



కోల్ ఇండియా స్థాయి పోటీల్లో సింగరేణి విజయ పతాకం ఎగురవేయాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం వి.కృష్ణయ్య అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం నందు అన్ని ఏరియాల సింగరేణి ఉద్యోగ క్రీడాకారుల కబడ్డీ శిక్షణ శిభిరం ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసి ఉల్లాసాన్ని శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ నెల 29 నుండి 31 వరకు ఎస్‌సీఎల్ సింగరోలిలో కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నాయకులు రాంనర్సయ్య, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ, కబడ్డీ శిక్షకులు మురుగన్, స్పోర్ట్స్ కో ఆర్డీనేటర్ ఆర్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జూకంటి శశిధర్ రాజు సస్పెన్షన్ రద్దు చేయాలి

**-మణుగూరు ఏరియా సీఎంవోఏ**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 19 :**



మందమర్రి ఏరి యాలో దురదృ ష్టవశాత్తు జరిగిన ప్రమా దానికి బాధ్యులుగా ఎస్ఈ(ఈఅండ్ఎం) స్పోర్స్ ఇంజినీర్ జూకంటి శశిధర్ రాజు సస్పెన్షన్ వెంటనే రుద్ద చేయాలని కోరుతూ మణుగూరు ఏరియా సీఎంవోఏ ఆధ్వర్యంలో మంగళవారం ఏరియా ఎస్వోటూ జీఎం వి.కృష్ణయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి స్థాయి ఎంక్వైరీ నివేదిక రాకముందే ఒక అధికారిని సస్పెండ్ చేయడం వల్ల ఇతర అధికారుల్లో ఆత్మస్థైర్యం దెబ్బతింటుతుందని సీఎంవోఏ ప్రసిడెంట్ టి.లక్ష్మీపతిగౌడ్ అన్నారు. ఎంక్వైరీ చేసిన తర్వాతనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే శశిధర్‌రాజు సస్పెన్షన్ రద్దు చేయాలని సీఎంవోఏ తరుపున కోరుతున్నట్లు ఆయన తెలిపారు.